VISALAANDHRA Phone 6376

ఉదయం

Regd. No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 16, సంచిక 356] విజయవాడ 21—3—1967 మంగళవారం [6 పేజీలు 12 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	వీలెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు 12-75
6 నెలలకు	రు. 22.00	...	రు 25.50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

బెంగాల్లో అవినీతి నిర్మూలనకు చర్యలు

కలకత్తా, మార్చి 20

పశ్చిమ బెంగాల్‌లో అవినీతిని పూర్తిగా నిర్మూలించేందుకై ప్రస్తుత ప్రభుత్వ యంత్రాంగాన్నంతా శుద్ధిచేయాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తున్నట్లు తెలియవస్తున్నది. ఈ సందర్భంలో నిఘా సంఘాల కార్యక్రమంలో సైతం మార్పులు గొనితావడానికి ప్రభుత్వం యోచిస్తున్నది.

ప్రస్తుత పన్నులను కొనసాగిస్తూ బిల్లు

1967-68కి తాత్కాలిక బడ్జెట్ తోపాటు లోక్ సభలో ప్రతిపాదన

వచ్చేఏడు ప్రణాళికకు రు. 1,711 కోట్లు, రక్షణకు 912 కోట్లు కేటాయింపు

రు. 835 కోట్ల విదేశీ రుణాల సేకరణ: దేశంలో మరో రు. 350 కోట్ల రుణపత్రాల జారీ: వచ్చేఏడు ప్రభుత్వ ఆదాయం 3,071 కోట్లని అంచనా

త్వరలోనే తుది బడ్జెట్ సమర్పించగలమన్న శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 20

ఆర్థికమంత్రి శ్రీ దేశాయి నేడు లోక్‌సభలో 1967 - 68 వ సంవత్సరం తాత్కాలిక బడ్జెట్‌తోపాటు, ప్రస్తుత పన్నుల వ్యవస్థను మరొక ఏడాదిపాటు కొనసాగించాలని కోరే ఆర్థికబిల్లును ప్రవేశపెట్టారు.

పూర్తి సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనల్ని కొన్నివారాలలో ప్రవేశ పెట్టగలనని శ్రీ దేశాయి ఈ సందర్భంలో ప్రకటించారు.

ఇప్పటి పన్ను రేట్ల ప్రకారం ప్రభుత్వాదాయం 3071 కోట్ల రూపాయలు శ్రీ దేశాయ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంచనాలవల్ల తేలుతున్నది. ఈ ఏడు (1966-67) బడ్జెట్ లోటు 350 కోట్లుంటుందని శ్రీ మొరార్జీ అంచనా వేశారు.

1967-68 కి ప్రణాళికకు లభించే వనరులు 1,711 కోట్లని లెక్కగట్టారు.

వచ్చే ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ పథకాలకు రు 405 కోట్లు, కుటుంబ నియంత్రణకు రు. 25 కోట్లు కేటాయించ బడిందని ఆర్థిక మంత్రి పెల్లడించారు.

వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రభుత్వం సేకరించే విదేశీ రుణాలు 835 కోట్ల రూపాయలనీ, దేశంలోనే రుణపత్రాలు జారీచేయటం ద్వారా రు 350 కోట్లు సేకరించబడుతుందనీ అన్నారు.

1967-68 సంవత్సరం వ్యయాన్ని గురించి అంచనాలు తాత్కాలికమైనవేననీ, ప్రస్తుతం తనిఖీచేస్తున్న వనరులనుబట్టి ఈ అంచనాలు నిర్ణయించ బడ్డాయనీ చెప్పుకూ, త్వరలో ప్రతిపాదిం చబడనున్న పూర్తి సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదనలలో ఈ అంచనాలు సవరించ బడుతాయనీ చెప్పారు.

రక్షణ వ్యయం

వచ్చే ఆర్థిక సంవత్సరానికి రక్షణకు అయ్యే వ్యయం రు. 989 కోట్లని ప్రస్తుత బడ్జెట్‌లో అంచనా వేశాడు. సవరింపబడే అంచనాలనుబట్టి ప్రస్తుతసంవత్సరానికి రక్షణ కోసం అయిన వ్యయం రు. 942కోట్లు. తుది బడ్జెట్‌తో పాటు మామూలుగా ప్రవేశపెట్టబడే ఆర్థిక సమీక్షనుకూడ ప్రభుత్వం లోక్‌సభకు అందజేయగలదని శ్రీ మొరార్జీ అన్నాడు.

ధరలు శరవేగంతో పెరుగుతూపుండటం అన్నిటికన్నా అందోళన కరమైన విషయమనీ ద్రవ్య, ఆర్థిక విధానాలను రూపొందించే బప్పుడు ప్రభుత్వం దీన్ని దృష్టిలో పుంచుకోవలసి పుంటుందని శ్రీ మొరార్జీదేశాయి తన ప్రసంగంలో అన్నాడు.

ధరలు ఇకముందు పెరగకుండా ఆరికట్టడానికి వివిధ రంగాలలో సమస్యలు తీసుకోవసిల పుందన్నాడు.

ద్రవ్యోల్బణం మరింత ఉధృతం కాకుండాను, ద్రవ్యోల్బణానికి దారితీయనిమార్గంలో వనరులను గురించి వాస్తవిక అంచనాల ప్రాతిపదికపై అభివృద్ధి గమనవేగాన్ని పెంచవలసి వున్నదన్నారు.

ప్రస్తుత పరిస్థితిని గురించిన వాస్తవిక అంచనాపై ప్రభుత్వం స్వల్పకాలిక విధానాలు ఆధారపడి వుండక తప్పదన్నారు.

ప్రణాళికకు కేటాయించని రు. 1711 కోట్లలో రు. 535 కోట్లు రాష్ట్ర ప్రణాళికలకు కేటాయించబడ్డాయి, మిగతా మొత్తం కేంద్ర ప్రణాళికకు, కేంద్రపాలిత ప్రణాళికలకు కేటాయించ బడ్డాయి.

1966 - 67 వ సంవత్సరంలో ఓవర్‌డ్రాఫ్టుల విషయంలో రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఇవ్వడానికి కేటాయించబడిన మొత్తం 113 కోట్లని శ్రీ దేశాయి చెప్పారు.

ఇప్పుడు బడ్జెట్‌లో ఏర్పాటు రు. 350 కోట్ల లోటుకు, ఈ మొత్తం చేర్చుకోవలసి వుంటుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా, ఒక పరిమితి లేకుండా రిజర్వుబ్యాంకునుండి ఓవర్‌డ్రాఫ్ట్‌చేసే స్థితిని ఇకముందు కొనసాగనివ్వనున్నారు.

ఇప్పుడున్న పన్నురేట్ల ప్రకారం 1967-68 కి ప్రభుత్వ ఆదాయం రు 3071 కోటు. ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరం. రివైజ్డు అంచనాకన్న రు 214 కోట్లు ఎక్కువ.

కమ్యూనిస్టు పక్ష చీఫ్ విప్‌గా ఎస్. ఎం. బెనర్జి

న్యూఢిల్లీ, మార్చి 19

లోక్‌సభలోని కమ్యూనిస్టు పక్షం చీఫ్‌విప్‌గా శ్రీ యస్ యం బెనర్జీ నేడు ఎన్నికయ్యారు

ఇండిపెండెంటు సభ్యునిగా ఎన్నికయిన శ్రీ యస్. యం. బెనర్జీ కమ్యూనిస్టు పక్షములో చేరాడు.

పార్టీ నాయకుడుగా శ్రీ డాంగే, ఉపనాయకునుగా శ్రీ హిరేన్ ముఖర్జీ ఎన్నికైన విషయం పాఠకులకు విదితమే.

శ్రీ ఇషాక్ సాంబ్లీ (ఉత్తర ప్రదేశ్)ని వీప్‌గా ఎన్నుకొన్నారు

కార్యదర్శులుగా శ్రీ యు తులు వాసుదేవన్ నాయర్, తోనేంద్రదూలు ఎన్నికయ్యారు.

ఈ ఏడాది రైల్వేలకు రు.15.27కోట్లు నష్టం

1967-68 సంవత్సరానికి కొత్త మంత్రిచే బడ్జెట్ అంచనాలు లోక్‌సభకు సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 20

శ్రీ యస్. కె. పాటిల్ హయాంలో అంటే 1966-67 ఆర్థిక సంవత్సరానికి భారత రైల్వేలకు రు 15.27 కోట్లు నష్టం వచ్చింది

1967-68 సంవత్సరానికి రైల్వే బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ నూతన రైల్వేమంత్రి శ్రీ సి యమ్ పూనాచా తెలిపిన లెఖ్ఖలను బట్టి ఈ విషయం తేలింది

1967-68 రైల్వే బడ్జెట్‌ను శ్రీ పూనాచా ఈ రోజు లోక్‌సభకు సమర్పించారు.

నిర్వహణ ఖర్చులు పెరగటం, ఆశించిన మేరకు ఆదాయం రాకపోవటం ఈ నష్టానికి కారణమని ఆయన అన్నారు.

1967 - 68 సంవత్సరం మొత్తానికి, అంచనాలను మంత్రి సమర్పించి, మొదటి నాలుగుసాలల ఖర్చుకు నిధులను మంజూరు చేయవలసి దిగా మంత్రిసభవారి నిరోధారు.

1967 - 68 సంవత్సరం అంచనాలను గురించి మంత్రి ప్రస్తావించి, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మీద ఆదాయం 42.25 కోట్లు పెరగవచ్చునని, తద్వారా మొత్తంఆదాయం 783.76 కోట్ల నుండి826 కోట్లకు పెరగవచ్చు నని అన్నారు.

ప్యాసింజర్ రైళ్ళ మీద 8 కోట్లు, గూడ్స్ జట్లద్వారా 33 కోట్లు ఆదాయం పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. రైల్వే ద్వారా సరకుల రవాణా ఆదనంగా 85 లక్షల టన్నులు పెరుగుతుందని అన్నారు.

1967 68 కి ఖర్చు 634.16 కోట్లు వుంటుందని, పరిశీలంగా రైలే ద్వారా మిగిలే ఆదాయం 141.84 కోట్లుగా వుంటుందని, ఇది జనరల్ రెవెన్యూ ఖాతా క్రింద వివిధ పద్దులలో వుంటుందని వివరించారు.

రైల్వేబడ్జెట్ సంగ్రహ స్వరూపం

	1965 66 రివైజ్డ్ అంచనాలు	1966-67 బడ్జెట్ అంచనాలు	1966-67 రివైజ్డ్ అంచనాలు	1967-68 బడ్జెట్ అంచనాలు
మొత్తంఆదాయం కోట్లలో	733.57	795.33	788.75	826 00
మొత్తంఖర్చులు	598.73	639.65	665.83	684.16
నికర ఆదాయం	134.84	155.68	117.82	141.84
జనరల్ రెవెన్యూ ఖాతా క్రిందకు మళ్లించినమొత్తాలు	118.28	133 49	130 09	14'.84
మిగులు	18 66	మిగులు 22.19	లోటు 15.27	—

కేరళ డిప్యూటీస్పీకర్ లీగ్ సభ్యుని ఏకగ్రీవ ఎన్నిక

తిరువనంతపురం, మార్చి 20

కేరళ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఐక్య సంఘటన అభ్యర్థి శ్రీ యం.పి. మహమ్మద్ బాపర్‌ఖాన్ యీ రోజు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం

ఏప్రిల్ 2 నుంచి 6 వరకు

హైదరాబాద్, మార్చి 20

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి సమావేశం ఏప్రిల్ 2 నుంచి 6 వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరుగుతుంది.

కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ఓటమి

న్యూఢిల్లీ, మార్చి 20

కేంద్ర ప్రభుత్వంపై జనసంఘ నాయకులు శ్రీ వాజ్‌పాయ్ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం 162 - 257 ఓట్ల తేడాతో వీగిపోయింది.

'పునరావాసాల' కోసం ఓడినమంత్రుల తాపత్రయం

లక్నో కార్పొరేషన్ ఎదుర్కొంటున్న చిక్కుసమస్య

(ఐ పి ఏ)

వారణాసి, మార్చి 20

ఎన్నికల్లో గెల్చిన మంత్రులు తమ ప్రకాశ్యతిరేక విధానాలద్వారా, అవినీతి వర్యలద్వారా ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేయటం. 'ప్రభుత్వ యంత్రాంగాన్ని అధ్వాన్నస్థితికి దిగజార్చటం భారత పౌరులకు అనుభవ వేద్యమే.

కాని ఇప్పుడు ఓడిపోయి, కష్టాల్లో వడ్డ, ఉత్తరప్రదేశ్ మాజీ మంత్రులు, లక్నో కార్పొరేషన్‌కు పెద్ద చిక్కు సమస్యగా తయారయ్యారు.

ఎన్నికల్లో ఓడిపోయిన మంత్రులు, ఉపమంత్రులు, పార్లమెంటరీ కార్యదర్శులు నిబంధనల ప్రకారం, తమ కోసం గతంలో కేటాయించిన నివాస గృహాలను, తమ రాజీనామాలను గవర్నర్ ఆమోదించిన 15 రోజులలోగా ఖాళీ చేయవలసి వుంది.

కార్పొరేషన్ బంగళాలను కేటాయించటంలో తమకు ప్రాధాన్యత ఇవ్వమంటే తమకు ప్రాధాన్యత ఇవ్వమంటూ ఓడిపోయిన మంత్రులంతా కార్పొరేషన్‌కు దరఖాస్తులు పంపుకున్నారు.

వీళ్ళందరికీ 'పునరావాసం' కల్పించటానికి తగినన్ని గృహాలు తమ ఆధీనంలో లేవని. ఈ 'ఇండ్ల కొరత' సమస్యను పరిష్కరించడం మేలా అని సతమతమౌతున్నామని లక్నో కార్పొరేషన్ అధికారి ఒకరు ఐ. పి. ఏ. విలేకరితో మొరపెట్టుకున్నాడట.

మొన్నటి జనరల్ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌కు చెందిన నలుగురు కాబినెట్ మంత్రులు. ఇద్దరు ఉపమంత్రులు, ముగ్గురు పార్లమెంటరీ కార్యదర్శులు ఓడిపోయారు.

వీరిలో న్యాయశాఖా మంత్రి శ్రీ సయ్యద్ అలీ జహీర్‌కు మాత్రమే నగరంలో స్వంత బంగళా ఉన్నది.

రాష్ట్రవ్యాపితంగా హౌస్ సర్జన్ల సమ్మె ప్రారంభం:

స్టయి ఫండ్ లు పెంచాలని ఆందోళన

హైదరాబాదు, మార్చి 20

స్టయిపెండును పెంచాలనే హౌస్‌సర్జన్ల కోర్కెను పరిష్కరించటంలో రాష్ట్ర ప్రభుత్వం దీర్ఘకాలంగా ప్రదర్శించిన అశ్రద్ధ, నిరంకుశ వైఖరి ఫలితంగా, ఆరు శిక్షణఆస్పత్రులలో పనిచేసే హౌస్ సర్జన్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యవిద్యార్థులు మొత్తం 1400 మంది గత అర్ధరాత్రినుంచి నిరవధిక సమ్మె ప్రారంభించారు.

స్టయిపండును పెంచే విషయంలో సత్వర మమయిన పద్ధతిని రూపొందించడంలో ప్రభుత్వం ఉపేక్ష వైఖరిని ప్రదర్శించుతున్న దృష్ట్యా నిరవధిక సమ్మె నిర్ణయాన్ని అమలు జరపక తప్పింది కాదని ఐక్య కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ గోపాలకిషన్ పత్రికల వారితో అన్నాడు.

హౌస్ సర్జన్లు తమ స్టయిపండును రు. 150నుండి250వరకు పెంచాలనిడిమాండు చేస్తున్నారు. 600 మంది మెడికల్ పోస్టు గ్రాడ్యుయేట్లు నెలకు కనీసం రు. 800ఇవ్వాలని కోరుతున్నారు.

సమ్మెకు దిగకుండ వుండేందుకుగాను తాము నిన్నటి రోజున రాష్ట్ర ముఖ్యమంత్రిని కలుసుకున్నామనీ, అయితే ఆయన మా డిమాండ్లను అంగీకరించ లేదని శ్రీ కిషన్ చెప్పాడు.

వరంగల్ లో

ఐక్య కార్యాచరణసమితి పిలుపు ననుసరించి వరంగల్ జిల్లాలోని అన్ని ఆస్పత్రులలోని హౌస్‌సర్జన్లు రేపటినుండి నిరవధికంగా పనులకు హాజరుకారని హౌస్‌సర్జన్స్ అసోసియేషన్ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

గుంటూరులో

గుంటూరు, మార్చి 20

గుంటూరు జనరల్ ఆస్పత్రిలోని 94 మంది హౌస్ సర్జన్లు, 84మంది పోస్టు గ్రాడ్యుయేట్లు తమ కోర్కెల సాధనకై నిన్న రాత్రి జీరో అవర్ నుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు

ఈ సమ్మె పరిణామంగా ఆపరేషన్ థియేటర్ పని నిలిచిపోయింది. అత్యవసర కేసులు

(మిగతా 5 వ పేజీలో)

పుదుచ్చేరి కాంగ్రెసు మంత్రివర్గం రాజీనామా

అయిదు నిమిషాలలో శాసనసభ వాయిదా

పుదుచ్చేరి, మార్చి 20

పుదుచ్చేరి రాష్ట్ర శాసనసభ యీ రోజు ఉదయం కేవలం ఐదు నిముషాలపాటు మాత్రమే సమావేశమై వాయిదా పడింది. రాష్ట్రప్రభుత్వంలో సంక్షోభం యేర్పడింది ముఖ్యమంత్రి శ్రీ వెంకట సుబ్బారెడ్డియార్ సమర్పించిన తన మంత్రివర్గం రాజీనామా పత్రాన్ని స్పీకర్ సభలో చదివి వినిపించారు.

ఇద్దరు మంత్రులతో మొత్తం 7 గురు కాంగ్రెస్ శాసనసభాపార్టీ సభ్యులు నిన్న రాజీనామా యిచ్చిన విషయం వారసు తెలిసినదే.

ముఖ్యమంత్రి గైర్‌హాజరు: ప్రతిపక్ష స్థానాల్లో యిద్దరు మంత్రులు

ముఖ్యమంత్రి శ్రీ సుబ్బారెడ్డి యార్ యీరోజు శాసనసభా సమావేశానికి హాజరు కాలేదు.

నిన్న తమ పదవులకు రాజీనామాయిచ్చిన యిద్దరు మంత్రులు ప్రతిపక్షసభ్యులస్థానాల్లోకి వెళ్ళి కూర్చున్నారు.

21 మంది మొత్తం శాసనసభ్యుల్లో 21 మంది మాత్రమే యీరోజు సభకు వచ్చారు.

ముఖ్యమంత్రి పంపిన రాజీనామా లేఖను స్పీకర్ సభలో చదివి వినిపించి, యీ స్థితిలో ప్రతిపక్ష నాయకులు శ్రీ వి. సుబ్బయ్య తెచ్చిన అవిశ్వాస తీర్మానాన్ని చర్చకుపెట్టడం వీలుకాదు అని ప్రకటించారు.

స్పీకరు ప్రకటనమీద వివరణలు కోరుతూ రాజీనామాయిచ్చిన మంత్రులతో సహా ప్రతిపక్ష సభ్యులు కొందరు కొన్ని అభ్యంతరాలు లేవదీసి ప్రశ్నించారు.

సభ వాయిదా

ఈ అభ్యంతరాలకు సమాధానం మివ్వకుండానే స్పీకర్ సభను వాయిదావేసి బయటకు వెళ్ళిపోయారు.

యువకథా రచయిత శ్రీ శ్రీరంగం రాజేశ్వరరావు మృతి

విశాఖపట్నం, మార్చి 20

ప్రసిద్ధ యువకథా రచయిత శ్రీ రాజేశ్వరరావు పరిణీంచినట్లు ఒక వార్త చేరింది.

మేకపోతుపడ్డ వేళాపాళా లేకుండా కని పెనుక సంపులోనికి వెళ్ళి పీకటిలో ప్రమాదవశాత్తూ నేల బావిలోపున్న నూతిలో పడిపోయారని. శవాన్ని మూడు రోజుల తర్వాత గుర్తుపట్టారని తెలియవస్తున్నది.

శ్రీ రాజేశ్వరరావు విశాఖపట్నంలో ఎం.ఏ (ఫైనల్) చదువుతున్నారు.



విశాలాంధ్ర

అడుగులోనే హంసపాదు

ఆంధ్ర మంత్రివర్గం అధికారంలోకి వచ్చీరాకముందే తీసుకుంటున్న మొదటి చర్య, తాత్కాలిక సిబ్బందిలో పది శాతాన్ని తగ్గించటం.

పొదుపు పేరుతో చేస్తున్న పని ఇది.

25 శాతం సిబ్బందినితగ్గించాలని విద్యుత్‌శక్తిబోర్డు ఇది వరకే నిర్ణయించింది

ప్రజా సమస్యలపట్ల ఆంధ్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి ఈ రెండు ఉదంతాలూ తార్కాణాలు.

ప్రదేశ్ యస్ జి వోలు,సుదీర్ఘ పోరాటంచేసి,ఏప్రిల్‌నుండి కేంద్రంతోపాటు కరువుభత్యాన్ని సంపాదించుకోగలిగారు. ఎన్నికలు ఇక పదిహేనురోజులున్నవనగా జనవరి ఆఖరులో వారు సాధించిన విజయమిది ఎంతో అయిష్టంమీద, తప్పనిసరై యస్. జి. వోల కోర్కెలకు ఆనాడు అంగీకరించిన ప్రభుత్వం ఈనాడు, మరోచేత్తో యస్, జి. వోలకు హాని చేయనున్నది.

వ్యయకర్తనం ఎలా చేయాలి అనే విషయమై ముందుగా యస్, జి, వోల స్టాఫ్ కౌన్సిల్‌తో ప్రభుత్వం చర్చించిందా అంటే లేదు. అలా చర్చించటం తనప్రతిష్టకు భంగకరమైనట్లు ప్రభుత్వం భావిస్తున్నది.

ఇలాంటి వైఖరిద్వారా ఆంధ్ర ప్రభుత్వం ఆదిలోనే తిరిగి ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోవలసి వస్తుంది.

అందుకు సూచనలు ప్రారంభమైనాయి

రాష్ట్రంలోని సుమారు 1400 మంది హౌస్‌సర్జన్లు తమ స్టయిపెండును నెలకు 150 నుండి 250 వరకూ పెంచాలనే కోర్కెపై సమ్మె ప్రారంభించారు. పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు చదివే వైద్య విద్యార్థులకు నెలకు 300 రూపాయలు స్టయిపెండ్ యివ్వాలనేది వీరి కోర్కెలలో మరొకటి

నెలకు 150 రూపాయలతో హౌస్‌సర్జన్లు ఎలా తమ విధులను నిర్వర్తించగలరని ప్రభుత్వం అనుకుంటున్నదో అనూహ్యం.

విజయవాడలో కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఉద్యోగులు తమ వేతనాలలో 25 శాతం పెంచాలని 34 రోజులుగా సమ్మె చేస్తున్నారు. 24 రోజులుగా ఉద్యోగులు దఫాలవారీగా నిరశన దీక్షలు సాగిస్తున్నారు. సకుటుంబ రాహారదీక్షలు ప్రారంభమైనాయి సహకార బ్యాంకు ఉద్యోగుల నాయకులు స్వయంగా నిరహారదీక్షలలో పాల్గొంటున్నారు.

ఇంత దీర్ఘకాలం వీరు తమ హక్కులకోసం పోరాడుతున్నా బ్యాంకు యజమానుల వైఖరిలో మార్పు లేదు ప్రభుత్వమూ చూస్తూ ఉరుకొంటున్నది

ఆర్. టి సి పనివారు తమ వేతనాలలో వెంటనే 30 శాతం పెంచాలని నేటినుండి రాష్ట్రవ్యాపితంగా ప్రదర్శనలు చేయనున్నారు. ఈ నెలాఖరులో వివిధ కేంద్రాలలో నిరహారదీక్షలకు ఆ సిమ్మట నిరవధిక సమ్మెకు సన్నద్ధమౌతున్నారు.

ధరలు నానాటి పెరుగుతున్న దృష్ట్యా, తమ వేతనాలు పెంచాలనే ఉద్యోగుల కోర్కెలు అతి సమంజసమైనవి ఏ దృష్ట్యాకూడా ప్రభుత్వం వీనిని కాదనలేదు

ప్రభుత్వనిర్వహణలో పొదుపు అవసరమే కాని అందుకు మార్గం, తాత్కాలిక సిబ్బందిని తగ్గించి వారిని నిరుద్యోగానికి గురిచేయటం కాదు వేతనాల హెచ్చింపును కోరే ఉద్యోగుల కోర్కెలను నిరాకరించటమూకాదు.

ధనిక వర్గాలు పొందుతున్న అధిక లాభాలను తగ్గించాలి, ప్రభుత్వ నిర్వహణలోని దుబారా ఖర్చులను తగ్గించుకోవాలి

బీహార్‌లో ఏర్పడిన కాంగ్రెసేతర ప్రజాతంత్ర ప్రభుత్వం కాంట్రాక్టర్ల లాభాలలో పదిశాతం కోత విధించాలని నిర్ణయించింది అదీ సరైన పద్ధతి

మంత్రుల జీతనాతాలను తగ్గించుకోవటం, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనోత్సవాలు మానుకోవటం మొదలైన పనుల ద్వారా ప్రభుత్వం ఖర్చులు తగ్గించుకోవచ్చు. పెక్కు కాంగ్రెసేతర మంత్రివర్గాలు ఈ చర్యలను ఈపాటికే తీసుకున్నాయి ఆంధ్ర మంత్రివర్గం ఆ పని ఎందుకు చేయరాదు!

ఆంధ్ర ప్రభుత్వం తాత్కాలిక సిబ్బందిలో పది శాతం తగ్గించాలని నిర్ణయించగా, పశ్చిమ బెంగాల్‌లోని వామపక్ష ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రేడ్‌యూనియన్ హక్కులన్నిటినీ పునరుద్ధరించాలని నిశ్చయించింది వెనుకటిప్రభుత్వం విధించిన శిక్షణాచర్యలన్నిటినీ రద్దు చేసింది

కాంగ్రెస్ ప్రభుత్వాలకు కాంగ్రెసేతర ప్రజాతంత్రప్రభుత్వాలకు అడుగడుగునా కనిపించే ఈ వ్యత్యాసాన్ని ప్రజలు గమనించి తీరుతారు.

ఆంధ్రలో కాంగ్రెస్ మెజారిటీ సంపాదించినమాట నిజం దేశంలో పెక్కు రాష్ట్రాలలో కాంగ్రెసు పార్టీ ఓడిపోగా ఆంధ్రలో తద్విరుద్ధంగా జరగటానికికారణం కాంగ్రెస్ గొప్పతనంకాదనీ, వామపక్షాల అనైక్యత మాత్రమేననీ కాంగ్రెస్ నాయకులు నైతం అంగీకరిస్తున్న విషయం.

ముఖాతగాదాలతో, కక్షలతో కాంగ్రెసు సంస్థ నిండి ఉన్నది కాంగ్రెసు సంఖ్యాబలం మేడిపండు వంటిది ఇదిగో కాంగ్రెసుకు మెజారిటీ వచ్చింది అనిప్రకటించిన హత్యానా, పుదుచ్చేరీలలో ఈ పాటికే కాంగ్రెసు పార్టీ మైనారిటికి నెట్టివేయబడ్డది.

ఈ వాస్తవాలన్నింటినీ ఆంధ్ర కాంగ్రెసు మంత్రివర్గం గుర్తించటం అవసరం అలాకాక తనకు సంఖ్యాబలం ఉన్నది గదా అని ప్రభుత్వోద్యోగుల, తదితర ప్రజానీకం కోర్కెలను తృణీకరించే వైఖరిని కొనసాగించినట్లయితే తీవ్ర ప్రజా పోరాటాలను ఎదుర్కొనక తప్పదు

క్యూబావిప్లవ నాయకుల శ్రమదానం

మహోద్యమంగా సాగుతున్న చెరుకుకోత

హవానా, మార్చి 20

క్యూబా - విప్లవప్రభుత్వ మంత్రివర్గం మొత్తంగా, రిపబ్లిక్ అధ్యక్షుడు అగ్రాబ్లో డార్టికోస్‌తోసహా నిన్నటినుండి చెరుకుకోత పనిలో పాల్గొంటున్నారు.

రెండు వారాలపాటు కొనసాగే ఈ దేశవ్యాప్త ఉద్యమంగా అమలు జరుపుతారు.

రాజధాని హవానాలోని ఎయిర్ కండిషన్ భవనాలోనుండి తూర్పు క్యూబాలోని గడాలా శిబిరంలోకి మారింది ఇది విస్తారంగా చెరుకు ప్రాంతం విస్తరించేలా. దోపిలదారు కాస్త్రో.

అమెరికన్ సామ్రాజ్యవాదుల ప్రోత్సాహంతో, ప్రత్యక్షతోడ్పాటుతో అదు సంవత్సరాల క్రితం తమ దేశంపై జరిగిన విప్లవ ప్రతిఘాత దాడికి వ్యతిరేకంగా సాధించిన విజయాన్ని నొక్కిచెప్తూ, యీ ఉద్యమానికి 'ది ఆఫ్ పిగ్స్ విజయ పోరాటం' అని క్యూబన్ నాయకులు నామకరణంచేశారు.

ప్రధాని కాస్ట్రో యితర మంత్రులు యీ పుర్వసంలో పాల్గొనేందుకు తూర్పు క్యూబా బయలుదేరారు.

హవానాలోని మంత్రివర్గ కార్యాలయాల్లో నాలుగూర్గురుగా కొద్ది మంది ఉద్యోగుల్ని మాత్రమే అట్టిపెట్టారు.

ఎన్నికల అనంతరం కార్మికవర్గం ముందుకువచ్చిన ప్రధాన కర్తవ్యాలు

బొంబాయి ఎన్నికల్లో అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎ డాంగే చేతిలో గుత్త పెట్టుబడిదారు మహేంద్ర, హెచ్. ఎం పి, ప్రధాన కార్యదర్శి జార్జి ఫెర్నాండెజ్ చేతిలో కేంద్రరైల్వే మాజీమంత్రి, గుత్త పెట్టుబడిదార్ల ఏజెంటు, అమెరికా సామ్రాజ్యవాదుల ఏజెంటు అయిన యస్ కె పాటిల్ ఓడిపోవడం చైతన్యయుతమైన బొంబాయి కార్మికవర్గం యిటీవల అనేక బంద్ పోరాటాలలో వ్యక్తంచేసిన ఐక్యతకు పరాకాష్ఠ

బొంబాయి నియోజక వర్గాల్లో ట్రేడ్ యూనియన్ నాయకులను ఓడించడం ద్వారా అన్ని బంద్ కార్య క్రమాలకు వ్యక్తి చెప్పేందుకానికి పాటిల్ తన ఎన్నికల వేదికను ఒక సాధనంగా చేసుకున్న ఏపయాన్ని మనం గుర్తించుకోవాలి. కాంగ్రెసు ఎన్నికల నిధికి పారిశ్రామిక వేత్తలనుండి కోట్ల రూపాయలు వసూలుచేసి బందీలకు వ్యక్తి చెప్పేస్తానని పాటిల్ పెద్దగా చెప్పుకున్నాడు. సంఘటిత కార్మికవర్గం, ఉద్యోగులు, ప్రజాస్వామిక ప్రజలు ఐక్యకార్యాచరణ ద్వారా పాటిల్, అతని బజాపెట్టుబడిదారు మహేంద్ర పోటీ చేసిన నియోజకవర్గాల్లో వారు నుజ్జుగా మరచిపోలేని విధంగా పెద్ద గుణపాఠం నేర్పారు.

అలాగే ఎ ఐ.టి.యు.సి. పంజాబ్ కమిటీ కార్యదర్శి శ్రీ సత్యపాల్ డాంగ్ అమృతసర్ నియోజక వర్గంలో పంజాబు ముఖ్యమంత్రిని ఓడించడం సంఘటిత కార్మికవర్గం సాధించినమహనీయ విజయమే. పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెసు కోశాధికారి సిద్ధార్థ నాయకుడు ఆతుల్య ఘోష్‌ను ఒకరైల్వే ఉద్యోగి శ్రీజె. యం. బిశ్వాస్ ఓడించారు. ఇలాంటివే యింకా అనేక ఉదాహరణలున్నాయి.

కాంగ్రెసుకి తగినశిక్ష

కార్మికవర్గ ప్రధాన ప్రయోజనాలకు ద్రోహంచేసిన కాంగ్రెసు పార్టీకి నాల్గవ సార్వత్రిక ఎన్నికలలో దేశవ్యాపితంగా అత్యధిక సంఖ్యలో కలిగిన ఓటమి తగిన శిక్ష. ఐ. యన్. టి. యు. సి. ఉపాధ్యక్షుడు మైత్రేయిబోసు కాంగ్రెసు పార్టీకి రాజీనామా యిచ్చి, ఉత్తరబెంగాల్ తేయాకు తోటల ప్రాంతం నుండి ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీచేసి, కాంగ్రెసు ప్రధానకార్యదర్శి టి మనియన్‌ను ఓడించడం ప్రధానమైన విషయమే.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులపైన, టీచర్లు విద్యార్థులపైన పాశవిక నిర్బంధ విధానాన్ని రాష్ట్రప్రభుత్వం అమలు జరిపినందుకు ప్రతిఫలంగా మాణిక్ కాంగ్రెసు ముఖ్యమంత్రి కె. బి. సాహా ఎన్నికలలో పుటికరచారు.

కాంగ్రెసు దుష్టపాలన ఎనిమిది రాష్ట్రాల్లో తుడిచిపెట్టుకు పోయింది. ప్రజాస్వామిక ఉద్యమంలోని కొన్ని శక్తులు ఒంటెత్తు విధానాలు అవలంబించి, విచ్ఛిన్న చర్యలకు పాల్పడకుండా వుంటే, ప్రజాస్వామికోద్యమం ఎన్నికలలోమరింతగా ఘనవిజయాలు సాధించి వుండేది.

ఏమైనప్పటికీ ప్రజాస్వామికోద్యమంలోని సంఘటిత కార్మికవర్గంయొక్క నిజమైన మిత్రులందరూ ప్రజాస్వామిక శక్తులు సాధించిన విజయాలపైన, వైవిధ్యమైన చర్చలను ప్రారంభించారనీ, ప్రజాస్వామికోద్యమంలో మంచి ఎత్తుగడల అభివృద్ధికి ఆ చర్చలు సహాయపడతాయనీ ఆశించవచ్చును.

తక్షణ సమస్యలు

కాంగ్రెసు ప్రభుత్వం అనుసరించిన కార్మిక వ్యతిరేక విధానాలను ఓడించినందుకు కార్మికవర్గ ఉద్యమం సంతోషించడం ఒక్కటే చాలదు, కార్మికుల్ని, ఉద్యోగుల్ని ఎదుర్కొంటున్న అత్యంత ప్రధానమైన గ్రామిక సమస్యలకు కార్మికోద్యమం తక్షణం పరిష్కారమార్గం ఆలోచించాలి.

గత 20 సంవత్సరాలుగా ఐ. యన్. టి. యు సి. అనుసరించిన నిగ్గుదూలిన యజమానుల అనుకూల విధానాలు, రాజకీయ ఎత్తుగడల ఫలితంగా, కాంగ్రెసు పాలకులు కార్మికవర్గ సంఘటితశక్తిని బలహీనపరచి కార్మికవర్గాన్ని చీల్చి నిరుత్సాహ పరచడం ద్వారా వేతన సమస్యల విషయంలోను, పని పరిస్థితులలోను కార్మికులు, ఉద్యోగుల చట్టబద్ధమైన భావాలకు విరుద్ధమైన పరిష్కార మార్గాలను వారిపై రుద్దుతూ వచ్చారు.

ఆ విధానాలను తిప్పికొట్టడం కార్మికవర్గ ఉద్యమం ముందున్న ప్రధాన తక్షణ కర్తవ్యం.

గుత్త పెట్టుబడిదారులను సంతృప్తిపరచడానికి వేతన కమిషన్ సిఫార్సులనుబట్టి దండేకర్-రథ్‌ల్రాన్ని అమలుజరపడం ఇటీవలి సంవత్సరాల్లో కాంగ్రెసు ప్రభుత్వం అనుసరించిన కార్మిక వ్యతిరేక విధానాల్లోఅత్యంత ప్రధానమైన అంశం.

ఈ క్విట్ వాటాల్లపైన 6 శాతం, రిజర్వు నిధులపైన 2 శాతం బోనసు యివ్వాలనీ,ప్రభుత్వశాఖలలో పనిచేస్తున్న వారితోసహా అందరు కార్మికులకు,ఉద్యోగులకు చట్టబద్ధంగా చెల్లించవలసిన బోనసు చట్టాన్ని సవరించాలని కార్మికవర్గ ఉద్యమం ఏకగ్రీవంగా కోరుతోంది.

హేతుబద్ధమైన ప్రతిపాదనలను పరిశీలించి దానికి యజమానులు నిరాకరించిన దృష్ట్యా ఈ సమస్యపైన తిరిగి త్రైపాక్షిక చర్చలు జరపవలసిన అవసరమేలేదు. కార్మికులకు అనుకూలమైన పద్ధతిలో పైన సమస్యపై న్యాయం చేసేటట్లు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి. కార్మికుల బోనసును సంబంధించిన విధానాన్ని పై విధంగా సమన్వయపరచడానికి యిన్నాళ్లు అధికతర ప్రాధాన్యం యివ్వవలసి వుంది.

కాంగ్రేసేతర ప్రభుత్వాలు ఏర్పడినచోట్ల ఆ ప్రభుత్వాలు చేసిన ప్రకటనలలో పారిశ్రామిక సంబంధాలకు చెందిన సమస్యల విషయంలో మానవతా దృక్పథితో కూడిన ఎత్తుగడ అవలంబిస్తామని హామీనిచ్చారు. ఏమైనప్పటికీ అత్యుదయకరంగా రూపొందించబడే కార్మిక విధానాలను ఓడించడానికి యజమానులు తీవ్రంగా కృషిచేస్తారు; అట్టి పరిస్థితిలో కార్మికవర్గ ఉద్యమం గట్టిగా నిలబడి, ప్రధానమైన కోర్కెలను సాధించుకోవలసి వుంటుంది.

వివిధ ప్రాంతాలమధ్య వేతనాలలో గల వ్యత్యాసాలను అనేక సంవత్సరాలుగా సరిచక్కదిద్దకుండా కాంగ్రెసు ప్రభుత్వం తాత్సారం చేస్తూంది, వేతన సమస్యలో యిది ఒక ప్రధానమైన అంశం.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల శక్తివంతమైన ఉద్యమం, వేతన వ్యత్యాసాలకు చెందిన సమస్యను పరిష్కరించుకోగలిగింది. పారిశ్రామిక రంగంలో పరిశ్రమవారీగాను, ప్రాంతీయంగాను ఆయా పరిస్థితులకు అనుగుణంగా వేతన సమస్యను పరిష్కరించుకోవానికి గణనీయమైన అవకాశం వుంది.

ఉదాహరణకి వివిధ ప్రాంతాల్లోను, పరిశ్రమలలోను అధికధరల అలవెన్సు విషయంలో ధరలను తటస్థీకరించే చేయడానికి యిచ్చే మొత్తంలో తేడా వుండకూడదు. అటువంటి హేతు రహితమైన పద్ధతులకు వెంటనే స్వస్తి చెప్పాలి; పై వ్యత్యాసాలను తొలగించుకోవానికి ఎంత త్వరలో కార్మికోద్యమ కేంద్రాలు ఒక అభిప్రాయానికి వస్తే అంత త్వరలో పై సమస్యల పరిష్కారానికి ఒక నిర్ణయానికి రాగలుగుతాయి.

విస్తృత వేదిక

ట్రేడ్ యూనియన్ వేదిక నుండి నిజమైన ప్రమాణాలను రక్షించుకోడం కోసం ధరలను అదుపులో పెట్టించడానికి ప్రధానకర్యలు తీసుకోవలసిందిగా సూచించబడింది. బ్యాంకింగ్ పరిశ్రమ జాతీయకరణ, ఆహారధాన్యాల్లో ప్రభుత్వవాణిజ్యం, ఎగుమతి దిగుమతి వ్యాపారాన్ని ప్రభుత్వం చేబట్టడం, గుత్తపెట్టుబడి సంస్థలను బద్దలు కొట్టడం, అధికాహారోత్పత్తి చేయడానికి రైతాంగానికి సహకార, ప్రోత్సాహాలు యివ్వడం వగైరా వివిధ సమస్యలు ట్రేడ్‌యూనియన్ ఉద్యమపరిధిలను విస్తృత పరచాలి.

దళ్వాలలో పెట్టిన అపుమానం అమ్యుకంపై నిషేధం తదితర సిద్ధాంత వైఖరులు అవలంబించడం ఎన్నికలలో వోటు రాబట్టడానికి మాత్రమే వినియోగించుకోబడ్డాయనేది స్పష్టమే. అంతేకాని పైవిధానాలన్నీ ధరలు తగ్గవు; కార్మికులు, ఉద్యోగుల కొనుగోలు శక్తి పడిపోయిందా అని కాపాడలేవు.

పి. యస్, 410 ఆహార దిగుమతులు పూనా ధరలను అదుపులో పెట్టలేవు అంతే కాదు. గత అనుభవాన్ని మార్గ దర్శకంగా తీసుకుంటే, అమెరికా దిగుమతులు మన వ్యవసాయాన్ని నాశనం చేశాయి. దళ్వా వ్యాపారులకు, అధికలాభాపేక్షపరులకు అని సహాయపడ్డాయి. అమెరికా కేంద్ర గూఢచారి శాఖను సామ్రాజ్యవాదుల రహస్య ఏజంట్లకు మన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను విచ్ఛిన్నం చెయ్యడానికి తోడ్పడ్డాయి.

అమెరికా రాయబార కార్యాలయం,తదితర సంస్థలు పి, యస్, 410 నిధులను ఏవిధంగా వినియోగిస్తున్నదీ వివరణ జరపవలసిందిగా హెచ్, ఎం, పి. నాయకుడు జార్జిఫెర్నాండెజ్ కూడా కోరుతున్నాడు.

ఇటీవల అమెరికా స్పష్టం చేయబడినట్టు అమెరికా గూఢచారిశాఖ ప్రజాస్వామిక సంస్థలను త్రోసివుచ్చుతున్నవిషయంపై జాగరూకత వహించాలనే అంశాన్ని ట్రేడ్ యూనియన్ ఉద్యమం, ప్రజాస్వామికోద్యమం ఆధికారికంగా గుర్తిస్తున్నాయి.

అమెరికా కేంద్ర గూఢచారిశాఖ మన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను హరించడానికి అనుసరించే తదిగుద్దతో గొంతు నులిమే దౌర్జన్య విధానానికి వ్యతిరేకంగా కార్మికోద్యమం, అమెరికా సామ్రాజ్యవాద దుర్నాశకరణను వీరోచితంగా ఎదిరించి పోరాడుతున్న వియత్నాం ప్రజలతో జతకలిసి పోరాడవలసివుంది.

ఎన్నికల అనంతరం ప్రధాన సమస్యలుగా తయారైన కార్మిక సమస్యల పరిష్కారానికి అనుగుణంగా ప్రభుత్వ విధానాలను మార్చి దిద్దడానికి ట్రేడ్‌యూనియన్ ఉద్యమం విస్తృత రూపాలలో ఐక్యపోరాటం, కార్యాచరణను రూపొందించుకోవాలి

(న్యూఏజ్ నుండి)

వియత్నాంలో రాజీకిజాన్సన్ సిద్ధంగా లేడని ఫుల్‌బ్రైట్

యుద్ధ విస్తరణవల్ల రాగల పరిణామాలను అమెరికా అధ్యక్షుడు గుర్తించటంలేదని విమర్శ

న్యూయార్క్, మార్చి 20

వియత్నాంలో శాంతి సాధనకు చర్చలు జరపాలని జాన్సన్ ప్రభుత్వం ప్రస్తుతం కోరటంలేదని అమెరికా సెనేట్ విదేశీ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ ఫుల్‌బ్రైట్ నేడొక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అన్నారు.

'కమ్యూనిస్టు ఏమి చెప్పినా, వియత్నాంలో రాజీకి జాన్సన్ ప్రభుత్వం సిద్ధంగా లేదని, దానివర్యలే స్పష్టం చేస్తున్నాయనిఅన్నారు.

శత్రువు పూర్తిగా లొంగిపోయే వరకు మీద సంప్రదింపులకు అమెరికా ప్రభుత్వం సుముఖంగా వుందని తెలిపారు.

వియత్నాం ప్రభుత్వంలో జాతీయవిముక్తి సంఘటనకు స్థానంవుండేప్రాతిపదికపైరాజీకి జాన్సన్ ప్రభుత్వం సిద్ధంకావటంలేదని విమర్శించారు.

ఎడుటి పక్షం పూర్తిగా లొంగిపోయేవరకు యుద్ధాన్ని తీవ్రం చేయాలనే జాన్సన్ ప్రభుత్వం ఆలోచిస్తున్నదిగాని, దానివల్ల రాగల దుష్పరిణామాల గురించి ఊహించటంలేదని తెలిపారు.

శత్రువు లొంగిపోవాలని అమెరికా ప్రభుత్వము అనకపోయినా, తాము విధించే షరతులకు లోబడి సంప్రదింపులకు సిద్ధం కావాలనటంలో అంతరార్థం అదేనని అన్నారు.

అమెరికా ప్రభుత్వం రోజురోజుకు వియత్నాంతో యుద్ధ చర్యలను తీవ్రం చేయటం గురించి ఫుల్‌బ్రైట్ ప్రస్తావించి వ్యంగ్యంగా యిలా అన్నారు.

"వియత్నాం ప్రజలను పెద్దఎత్తున పురావాసం కల్పించేకార్యక్రమం యిదే. మనకి ఎన్నికలద్వారాఅధికారంలోకివచ్చినమిత్రులు మిస్టర్ కి వున్నారు. మనం అతని సహాయంతో వియత్నాంలో నూతన సమాజాన్ని నిర్మిస్తున్నాం. అసంఖ్యాకంగా యిండ్లు, రోడ్లు నిర్మించివేస్తున్నాం. కాని మన సేవ అనేయన్లకు నచ్చటంలేదు."

విద్యార్థి యూనియన్లలో గూఢచారి చర్యలు

విద్యార్థియూనియన్లు, పాత్రికేయుల యూనియన్లలో అమెరికన్ గూఢచారుల కార్యకలాపాల వార్త తనకు దిగ్భ్రమ కల్గించిందని అన్నాడు.

కమ్యూనిస్టు సమాజంలో ఇటువంటివి వుంటాయనే మనం ఆ సమాజంవరకే రాదని అర్థం ఏమిటని ప్రశ్నించారు.

తమ కుటుంబంపేరుతో సమస్తన్న పాండేవన్నలోకూడా గూఢచారుల ప్రాబల్యం వున్నదేమోననే అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు.

సైగాంగ్ పొరప్రాంతాలపై అగ్నివర్షం

ఉత్తరవియత్నాంలోని హైఫాంగ్ పొరప్రాంతాలపై అమెరికా విమానాలు 10, 11 తేదీలలో అగ్నివర్షం కురిపించాయని టాస్ వార్తాసంస్థ శనివారం తెలిపింది.

రాకెట్లతో ఈ దాడులు జరిగాయని తెలిపింది. 11 వ తేదీన పటుదపాలు అమెరికా విమానాలు హైఫాంగ్ నగరంపై దాడులు చేశాయి.

ఈ సందర్భంలో అమెరికన్ విమానాలు కొన్ని నేలకూల్చివేయబడినాయి.

కంట్రోల్ కమిషన్ కాంప్ ధ్వంసం

రెండు వియత్నాంల మధ్యలోవున్న అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ కాంప్‌ను అమెరికన్ సైనికులు బుల్‌డోజర్లతో శనివారం ధ్వంసం చేశారు.

కాలిపోవున్న ఈ కాంప్‌పై మోర్టార్లతో అగ్నివర్షం కురిసింది అక్కడి గ్రామీణ ప్రజలపై అత్యాచారాలకు పాల్పడ్డారు.

గెరిల్లాలు ఆకాంప్‌లో దాక్కుంటారనే ఉద్దేశ్యంతో దానిని నాశనం చేశామని అమెరికా అధికారి అన్నారు. ఫిబ్రవరి 23 న ఈ కాంప్‌ను కంట్రోలు కమిషన్ శాశ్వతంగా మూసి వేసింది.

గువామ్ సభకు జాన్సన్ రాక

గువామ్, మార్చి 20

వియత్నాం విషయమై, సైగాన్ కీలుబొమ్మ ప్రభుత్వ నాయకులతో చర్చలు జరపడానికి అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నేడు గువామ్ చేరుకున్నాడు.

దక్షిణ వియత్నాం ప్రభుత్వ ప్రధాని కీ, అధ్యక్షుడు యన్‌గ్యువెన్ వాన్ థియూలు జాన్సన్‌కన్న ఆరగంట ముందు వచ్చారు.

డి.యం.కె.పట్ల వైఖరి పునర్నిర్ణయం

పి. ఎస్. పి. ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి

భోపాల్, మార్చి 20

డి యం కె. పార్టీ పట్ల తమ వైఖరిని పునర్నిర్ణయించుకోవాలని ప్రజా సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్ భాసిన్ నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

ఈ పునర్నిర్ణయానికి గతంలో ఆ పార్టీ అనుసరించిన విధానాలు అవరోధం కారాదని ఆయన చెప్పారు.

శ్రీ ప్రేమ్‌భాసిన్ నిన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ గతంలో డి. యం. కె. పార్టీ ప్రత్యేక ద్రవిడస్తాన్ కావాలన్న విధానాన్ని, హింసలనూ అనుసరించిందనీ, దీనిపై ఉత్తరాదివారితో అపోహలు ఉన్నాయనీ తమ పార్టీ భావిస్తున్నదనీ ఆయన అన్నారు. ప్రస్తుతం ఆ పార్టీ వహిస్తున్న "అభ్యుదయ" పాత్ర దృష్ట్యా ఆ పార్టీపట్ల వైఖరిని పునర్నిర్ణయించుకోవాలని ఆయన అన్నారు

డి. యం. కె. తన ప్రత్యేక ద్రవిడస్తాన్ ఏర్పాటు నినాదాన్ని వదలుకున్నప్పుడు, దాని ఆర్థిక కార్యక్రమాన్ని దృష్టిలో వుంచుకొని తమపార్టీ డి, యం, కె.ను అభ్యుదయపార్టీగా పరిగణించిందని ఆయన చెప్పారు.

పి. యస్, పి, రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొనే నిమిత్తమై శ్రీ ప్రేమ్ భాసిన్ నిన్న ఉదయం ఇక్కడికి వచ్చారు.

భారతదేశంలో కాంగ్రెస్ తీర్ల శిబిరాలపై ఆధారపడిన ఏకైక ప్రజాపార్టీ డి.యం.కె. అనీ, అది సామాన్య ప్రజల వాంఛలకు ప్రాతినిధ్యం వహిస్తున్నదనీ ఆయనచెప్పారు.

జనసంఘ్, స్వతంత్ర పార్టీ, ఒకవైపున, ప్రజాతాన్యంలోజాతీయసమైక్యతలోవిశ్వాసగల పార్టీలు వేరొక వైపునలబాలబాల్లోపడ్డున్న విభజనను నివారించాలని ఆయన అన్నారు.

పి. యస్. పి. యస్. యస్. పి. పార్టీ బ్లాక్, రివ్లిక్ పార్టీ, ప్రజాబంధు వర్కర్స్‌పార్టీ, బంగ్లా కాంగ్రెస్, డి.యం.కె. పార్టీలు ఏకమైతే ఈ కోరికను అరికట్టవచ్చునని ఆయన అన్నారు.

పి. యస్. పి. మాదనకు కొన్ని పార్టీలు సుముఖత తెలిపాయనీ, ఈ పథకం నెరవేరితే దేశంలో ఒక గొప్ప సమైక్య రాజకీయ ప్రతిపక్షం ఏర్పడి, సోషలిజం సాధనకు ప్రజాశక్తిబద్ధ ప్రజాస్వామ్యంలో విశ్వాసంగల వారందరినీ సమీకరించగలరని ఆయన అన్నారు.

ఇది సాధ్యమైతే భారతదేశంలో ఎన్నికల అనంతరం అత్యంత ఆశాజనకమైన పరిణామం రాగలదనీ దీనిపై తమ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందనీ ఆయన అన్నారు.

పట్టాలు తప్పిన రెండు గూడ్సురైళ్లు

అహమ్మదాబాద్ సమీపంలో

అహమ్మదాబాద్, మార్చి 20

రెండు గూడ్సురైళ్ళు పట్టాలు తప్పినట్లు ఈ ఉదయం ఇక్కడకు అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది.

పశ్చిమ రైల్వేలో అహమ్మదాబాద్-ఢిల్లీ, మీటర్‌గేజ్ మెయిన్‌లైన్ మీద దాసిస్టేషన్ సమీపంలో ఒక గూడ్సురైలుకి చెందిన 5 వాగన్లు పట్టాలు తప్పాయి. ఈ స్టేషన్‌కు అటూయిటూవున్న పాలంపూర్ సిరోహీరోడ్ల వద్ద ప్రయాణీకుల రైళ్లు ఆగిపోయాయి

అహమ్మదాబాద్-ఢిల్లీ మెయిన్ లైన్‌మీద వున్న కోలార్ స్టేషన్ యార్డ్‌వద్ద యింకో సమాచారం జరిగింది, ఒక గూడ్సు ఇంజికి చెందిన మరో ఆరు వాగన్లు పట్టాలు తప్పాయి. అందులో 5 తలక్రిందులు ఎగిపోయాయి.

అయితే రెండుచోట్లా నష్టమేమీ జరిగినట్లు తెలియచేయబడలేదు.

రు. 1,50,000 ల కిమ్మత్తుచేసే విదేశీ దొంగబంగారం

గుంతకల్లు రైల్వేస్టేషన్‌వద్ద పట్టుబడి

హైద్రాబాద్, మార్చి 20

ఒకలక్ష 50 వేల రూపాయల కిమ్మత్తుచేసే వెయ్యి తులాలకు పైగా విదేశీ దొంగ బంగారాన్ని నిన్న సాయంత్రం గుంతకల్లు రైల్వేస్టేషన్‌వద్ద సెంట్రల్ ఎక్సైజ్ గూఢచారి విభాగం వారు కస్టమ్స్ అధికారులు పట్టుకొన్నారు

మద్రాసు ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న ఇద్దరు ప్రయాణీకులవద్దనుండి ఈ దొంగ బంగారం గుంతకల్లు స్టేషన్‌వద్ద స్వాధీనం చేసుకోబడింది.

ప్రభుత్వ నాయకులతో చర్చలు జరపడానికి అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నేడు గువామ్ చేరుకున్నాడు.

స్వెట్లానా పరారీతో మంత్రులెవరికి సంబంధం లేదట

భారత విదేశాంగశాఖ ప్రతినిధి సంజాయిషి

న్యూఢిల్లీ, మార్చి 20

"భారత దేశం నుంచి స్టాలిన్ కుమార్తె స్వెట్లానా పరారీలో కేంద్ర మంత్రులెవరికి గానీ, సీనియర్ ప్రభుత్వ అధికారులకు గాని ఎలాంటి సంబంధమూ లేదు" అని విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నిన్న యిక్కడ పత్రికల వారితో చెప్పారు.

అమె తనంతట తానే భారతదేశం నుంచి వెళ్ళిపోయిందనీ, అమె పరారీలో భారత ప్రభుత్వానికి ఎలాంటి ప్రమేయమూ లేదని ఆయన అన్నారు.

అమెరికా గూఢచారి శాఖకు శ్రీ చాగ్లా వకాల్తా

న్యూఢిల్లీ, మార్చి 20

స్వెట్లానా అదృశ్యోదంతంపై రేపు సవివరమైన ఒక ప్రకటన చేస్తానని విదేశాంగ మంత్రి శ్రీ అన్నా సాహెబ్‌షిందే నేడు రాజ్యసభలో చెప్పారు.

స్వెట్లానాను భారత దేశంనుంచి దాటించింది ఒక అమెరికా గూఢచారిశాఖ మనిషి అనేది చూస్తూగా కల్పితం అని ఆయన చెప్పారు.

కేరళలో కోటి రూపాయల పంటి నష్టం

శాసనసభలో గోవిందనాయర్ వెల్లడి

తిరువనంతపురం, మార్చి 20

గత నవంబర్‌లో సంభవించిన భారీ వర్షాలు వరదల మూలంగా, కేరళలో 1 కోటి రూపాయల విలువచేసే పంట నష్టపడిందని, రాష్ట్ర వ్యవ

ప్రజాస్వామిక వ్యవస్థను పటిష్ఠవంతం చేసిన ప్రజానీకం తీర్పు

ఎన్నికల ఫలితాలను సమీక్షిస్తూ బందరు సభలో శ్రీ చంద్ర రాజేశ్వరరావు ఉద్ఘాటన

భావనగర్ నుండి పాటిల్ పోటీ

న్యూఢిల్లీ, మార్చి 18

మాజీమంత్రి శ్రీయస్.కె.పాటిల్ బొంబాయి నుంచిగాక, గుజరాత్‌లోని భావనగర్ నియోజక వర్గంనుండి ఉప ఎన్నికలలో లోక్‌సభకు పోటీ చేయవచ్చునని విశ్వసనీయంగా తెలుస్తోంది.

శ్రీ దాత్యే మృతివల్ల ఈశాన్య బొంబాయి నియోజకవర్గంలో ఏర్పడిన ఖాళీకి మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్ తిరిగి పోటీచేయటానికి నిర్ణయించుకొన్నట్లు ఇటీవల వార్తలు వెలువడ్డాయి.

ఈశాన్య బొంబాయి నియోజకవర్గం ఎన్నిక బొంబాయిప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి ఒక సవాలు వంటిదని శ్రీ యస్. కె. పాటిల్ ఇటీవల అన్నారు. అటువంటప్పుడు ఆయన ఈశాన్య బొంబాయి నియోజకవర్గంలో మీనన్‌తో పోటీచేయకుండా పరాయి రాష్ట్రానికి పోవటాన్నిబట్టి, నైతికంగా బొంబాయి కాంగ్రెస్ మీనన్ చేతిలో ఓడిపోయినట్లుగా భావించటానికి వీలున్నది.

భావనగర్‌లోకూడా శ్రీపాటిల్‌కు గట్టిపోటీ తప్పేటట్లు లేదు.

ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జస్వంత్ మెహతా పోయిన జనరల్ ఎన్నికల్లో 5 వేల ఓట్ల మెజారిటీలో గెలుపొందారు.

శ్రీ పాటిల్‌ను ఎదిరించడానికి ఆచార్య కృపలానీని అభ్యర్థిగా పోటీ పెట్టాలని స్వతంత్రపార్టీ ఆలోచిస్తున్నది. ఈవిషయమై స్వతంత్రపార్టీ ఇటీవల కృపలానీని కలిసి చూచింది.

స్థానిక వ్యక్తిని పెడితే బాగుంటుందని కూడా స్వతంత్రపార్టీ భావిస్తున్నది.

కాంగ్రెసు అభ్యర్థి గెలిచింది స్వల్పమెజారిటీతోనే కాబట్టి, ఈ దఫా కాంగ్రెస్‌ను ఓడించటం కష్టంకాదని ప్రతిపక్షాలు భావిస్తున్నాయి

శ్రీపాటిల్‌కుభావనగర్‌లోకాంగ్రెస్‌టికెట్టు యివ్వాలని గుజరాత్ కాంగ్రెస్‌కమిటీ కేంద్ర ఎన్నికల కమిటీకి విధారసు చేసింది. ఈ నిర్ధారణను కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించటం ఖాయం.

భావనగర్ సీటుకోసం పరాజయం పొందిన మరోమంత్రి శ్రీ అసుసూభాయిషా కాచుకు కూర్చున్నారు. ఇప్పుడిక ఆయన రాష్ట్రం వదిలి మరోరాష్ట్రంలో ఏదైనా ఖాళీ కోసం చూచుకోవలసిన పరిస్థితి ఏర్పడింది.

ప్రజా సమస్యలపై ఐక్య ఉద్యమ నిర్మాణానికి కమ్యూనిస్టుపార్టీ పూనుకుంటుందని ప్రకటన

బందరు, మార్చి 18

భారతదేశ ప్రజలు నాల్గవ సార్వత్రిక ఎన్నికలలో చైతన్యంతో కాంగ్రెసును ఓడించి ప్రజాస్వామిక వ్యవస్థను పటిష్ఠవంతం చేశారనీ, తమ సమస్యల్ని పరిష్కరించాలనే వారు వాంఛను నెరవేర్చడానికై కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రజాసమస్యలపై కలసివచ్చే వారందరిని, కూడగట్టుకొని బలపత్తరమైన ప్రజాఉద్యమాన్ని నిర్మించడానికి పూనుకొంటుందనీ భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ చంద్రరాజేశ్వరరావు నిన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఉద్ఘాటించారు.

బహిరంగసభకు పట్టణ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ పాసుర్తి సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావుగారు కూడా సభలో పాల్గొన్నారు.

భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారు నాల్గవ సాధారణ ఎన్నికల ఫలితాలను సమీక్ష చేస్తూ యీ క్రింది విధంగా ఉపన్యసించారు.

"నాల్గవ సాధారణ ఎన్నికల అనంతరం బ్రిటిష్ సామ్రాజ్య వాదులు భారత దేశం ముక్కలు ముక్కలై పోతుందని ఆశించారు. మూడు పంచవర్ష సంవత్సరాలు చేశాక్కి దోచుకొని, దేశాన్ని విడిచిపోతూ ముక్కలుచేసి స్వతంత్రసంస్థానాలకు స్వేచ్ఛ ఇచ్చారు. సంస్థానాలద్వారా దేశం ముక్కలై పోతుందని ఆశించారు, తిరిగి యీ ఎన్నికల్లో కూడా దేశం ముక్కలైపోతుందని ఆశించారు. అమెరికన్ సామ్రాజ్యవాదులు భారతదేశంలో అభివృద్ధి నిరోధకులకు కోట్ల రూపాయలు ఎన్నికల్లో సహాయం చేసి అభివృద్ధి కాముకుల్ని ఓడించాలని కలలుగన్నారు. కాని వారి ఆటలు సాగలేదు. పేరు పేరునా సామ్రాజ్యవాదుల ఏజంటుప్రజలుఓడించారు. ఎస్.కె.పాటిల్‌ను కార్మిక నాయకుడు ఓడించాడు, ఆతుల్య ఘోష్‌ను ఒక రైల్వే కార్మికుడు చిత్తు చేశాడు. ముఖ్యమంత్రులు అనేకమంది ఓడిపోయారు తొమ్మిది రాష్ట్రాల్లో కాంగ్రెసు మైనార్టీ పార్టీగా నెట్టివేయబడింది. ఈరాష్ట్రాలు చాలా పెద్దవనే విషయం గమనించాలి. కేంద్రంలో బాలా స్వల్ప మెజార్టీ మాత్రమే సంపాదించింది.

కాంగ్రెసు కోట్లు ఖర్చు పెట్టింది, అనేక అవినీతి ఎత్తులకు పాల్పడింది ఎన్నికల్లో ఎన్ని అక్రమ పద్ధతులు అవలంబించారో అన్ని అవలంబించారు, కాని ప్రజలు 20 సంవత్సరాల కాంగ్రెసు దుష్ట పరిపాలనను అంతంచెయ్యాలని నిర్ణయించుకొన్నారు. పార్టీల వారు ప్రజాశ్రేయస్సు సిద్ధాంతాలు చూడలేదు, ఎవరు కాంగ్రెసును ఓడించ గలరు అనేది మాత్రం చూచారు. మనం ఈ కాంగ్రెసు ఓడిపోవాలని వాంఛించారు. ఆ ప్రకారం తీర్పు యిచ్చారు.

అతివాద పార్టీలు ముఖ్యంగా రెండు పార్టీలు కలసివుంటే యింకా మంచి ఫలితాలు వచ్చేవి. కాని మానుండి పోయిన వారు వేరేపార్టీ పెట్టుకొని మన ముల్ని కమ్యూనిస్టులుగానే గుర్తించనసనీ మనల్ను తుడిచిపెడతామనీ ఎన్నికల్లో కాంగ్రెసును ఓడించటకంటె మనల్ను ఓడించటకేపూనుకొన్నారు, కాని ఎన్నికలలో రాజకీయ పార్టీల అంచనాల కంటె కూడా ప్రజలు ముందువుండి కాంగ్రెసుకు గుణపాఠం చెప్పారు. ప్రజలు చొరవ ప్రదర్శించారు. ప్రజలే చొరవతో కాంగ్రెసుకు వ్యతిరేకంగా విభిన్న రాజకీయ అభిప్రాయాలుగల పార్టీలను ఏకం జేస్తున్నారు. ప్రజల చొరవతో ప్రజల వత్తిడితో కాంగ్రెసు వ్యతిరేక ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ప్రజల సమస్యల్ని, తక్షణం ఎదుర్కొనే కోర్కెలను పరిష్కరించమని కోరుతున్నారు.

దేశంలో ఎర్రస్థితులు బాలా తొందరలో మాయమవుతున్నాయి. కమ్యూనిస్టుపార్టీ, స్వతంత్ర పార్టీ జనసంఘం, ఎన్నికిద్దాంతదేవాలుపున్న కలసిమంత్రివర్గాలు యేర్పాటు చేయాల్సి వచ్చింది. ఈ పరిణామాలు గమనించాలి. కాంగ్రెసేతర ప్రభుత్వాలు అప్పుడే ప్రజాతక్షణ సమస్యలు పరిష్కరించుటకు పూనుకొన్నాయి. ఆహార సమస్య విషయంలో శ్రద్ధవహించాయి. అవినీతి, లంచగొండితనం బట్టబయలుచేసి వాటికి రోజునైన వారిపై దర్యాప్తు తీసుకొంటాయి. అందువల్ల మంత్రివర్గాలుకూడా పశ్చరగర పెట్టుకుని ప్రవర్తిచాల్సివుంటుంది. లేకపోతే ప్రజలే వారి ఎనిపడతారు,

కమ్యూనిస్టుపార్టీ ప్రజా కార్యక్రమంలో ముందుంది పని చేస్తుంది. మే ప్రభుత్వం మంచి పనిచేసినా బలపడుతుంది, ప్రజాపక్షాన్ని నిర్మించి ముందుకు తీసుకుని పోతుంది. కాంగ్రెసు పక్ష వ్యతిరేకంగా యేర్పడిన ప్రభుత్వాల్ని బలపర్చి ముందుకు తీసుకునిపోవాలి ప్రజలైతన్యం పెరిగిందనీ దేశంలో అతిత్వరలో చాలా త్రీవమైన మార్పులు వస్తాయి ప్రజలంతా చొరవతో కనిపెట్టివుండాలి.

మా నుండి విడిపోయి వేరేపార్టీ పెట్టుకొన్న మా దాయాదులు ఎన్నికల నుండి గుణపాఠాలు తీసుకోవటం లేదు. మమ్మల్ని కమ్యూనిస్టుపార్టీగా గుర్తించరట, మనులుమరినిజులని అంటారట. మాది కమ్యూనిస్టుపార్టీగా గుర్తిస్తే, అలా పిలిస్తే, వారు మైలపడి పోతారట. ఇది చాలా చిత్రంగా వుంది. దేశంలో దేశవ్యాపకంగా వున్న పార్టీని ఆ పార్టీపేరుతో వారికి యిష్టంవున్నా లేకపోయినా పిలవాలి, ఎవరైనా ఒక పేరు పెట్టుకొంటారు, ఆ పేరుతో మనకు యిష్ట వున్నాలేకపోయినా వానిని ఆ పేరుతోనే పిలుస్తాం. వారికి యీ మాత్రం సరిజ్ఞానమైనా లేకపోవుట వారి అహంకారానికి నిదర్శనం. దేశంలో వస్తున్న మార్పులకు అనుగుణ్యంగా ప్రవర్తించాలి, మార్క్సిస్టు పార్టీ సభ్యులు వారిని బలపర్చేవారుకూడా నేటి పరిస్థితుల్ని గమనించి కాంగ్రెసుకు వ్యతిరేకంగా అందరూ కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి కలిసి పని చేసే టట్లు చూడాలని, వత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు.

అన్ని పార్టీలను, అభ్యుదయకాముకులను గ్రూపులను కలుపుకొని కాంగ్రెసుకు వ్యతిరేకంగా ప్రజా సమస్యల్లో పనిచేయుటకు కమ్యూనిస్టు పార్టీకి అండగా సహకారమిచ్చి బలం చేకూర్చాలని కోరారు.

శ్రీ దాసరి ప్రసంగం

జిల్లాకమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీదాసరి నాగభూషణరావుగారు తొలుత ఆంధ్రలో ఎన్నికల ఫలితాల్ని సమీక్ష చేశారు. కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టు పార్టీల ఐక్యత పునాదిపై యితరపార్టీలను వ్యతిరేకించకుండా కలుపుకొని కాంగ్రెసును ఓటించాలని ఎంత ప్రయత్నం చేసినా మార్క్సిస్టుపార్టీ కమ్యూనిస్టుపార్టీని నాశనం చేయుటే తమ కర్తవ్యంగా పెట్టుకొన్నందువల్ల ఐక్యతను భంగపరచుటవల్లఆంధ్రదేశంలో కాంగ్రెస్ అధికారంలోనికివచ్చిందని ప్రజలకు ప్రోహంజరిగిందనినుదాహరణలతో వివరించారు. రెండు పార్టీలూ కలసివుంటే ఆంధ్రలో కూడా కాంగ్రెసు పోయేదనీ, కేంద్రంలో హంగు యింకా తీవ్రమైన మార్పులు వచ్చేవని వివరించారు, దానిని గమనించకుండా మార్క్సు పార్టీ నాయకులు శ్రీ హనుమంతరావుగారు ఆంధ్రలో కాంగ్రెసు వెల్లువలేదనీ పిలుపు ఉమ్మడి కొరకు ఆంబోళనచేసిన విద్యార్థులు ఓటుపర్ కాంగ్రెస్ అని పీఠాలెంటి నినాదాలు యిస్తూ తిరిగారని, విడియంకూడా లేకుండా జనశక్తికోల్పోవ్యాసం వ్రాశారు. ఇది చాలా నిస్సిగ్గుచేటు. మూల కారణాలు వదలి ఎన్నికల్లో తమ పొరపాటు గమనించకుండా ప్రజల మీద తప్పు నెట్టుట, ప్రజలమీద విశ్వాసం లేకపోవుట తప్ప వేరుకాదు రెండు పార్టీలు కలసివుంటే యింకా కొన్నిసీట్లు కాంగ్రెసు తోల్పోయేది అనే విషయం అందరికీ తెలిసిందే నని వివరిస్తూ ఎన్నికలనుండి పరిఅయిన గుణపాఠాలు తీసుకొని ప్రజా ఐక్యతను నిర్మించుటలో కలసిపనిచేసే కాంగ్రెసు పాలనకు యిక్కట్ట మూడ తగిన పాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు

బహిరంగసభకుముందు బందరు బుట్టాయి పేటహాలులో బందరు తాలూకా, పట్టణ పార్టీ సభ్యుల, సానుభూతిపరుల జనరల్‌బాడీ సమావేశం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు గారు ఎన్నికల ఫలితాలు - గుణపాఠాలు - తక్షణకర్తవ్యాలపైన్నే రిపోర్టు యిచ్చారు. జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ దాసరినాగభూషణరావుగారు రాష్ట్ర ఎన్నికల్ని సమీక్ష చేస్తూ ప్రజాపక్షాన్ని పార్టీ నిర్మాణాన్ని కట్టుదిట్టం చేసుకోవాలని అందుకు పార్టీ శ్రద్ధవహించాలని ఉద్బోధించారు.

లాడ్జింగ్‌లో హత్యా? ఆత్మహత్యా?

రాజమండ్రిలో ఘటన

రాజమండ్రి, మార్చి 18

రాజమండ్రి కూరగాయల మార్కెట్టు సమీపంలోగల జయలక్ష్మి లాడ్జింగ్‌లోనికి మొన్నరాత్రి తూర్పు గోదావరిజిల్లా కొత్తపేటమండి వచ్చిన దాల రామిరెడ్డి (25 సం॥) కోట సుబ్బారావు (25 సం॥) గుత్తుల సత్యనారాయణ అనే వారలు వచ్చారని. అనంతరం అక్కడికి ఒక వ్యక్తి వారిణి రప్పించబడి వారితో కొంతకాలం గడిపిందని. అనంతరం అందులో దాల రామిరెడ్డి అనే ఆతను తనతో తెచ్చుకున్న విషం తాగి మరణించాడని. నిన్న ఆతని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం పంపారని తెలిసింది.

దనిపోయి సతనేకాక కోట్ల సుబ్బారావు కూడా కలిసి ఇద్దరూ ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుని ఆమేరకు తమ మరణానికి ఎవరూ బాధ్యులు కారని వారి బంధువులకు తెలుపుమా రామిరెడ్డి వుత్తరాన్ని రాసి పోస్టు చేశాడని. సుబ్బారావు తాను రాసిన వుత్తరాన్ని చింపివేసి. లాడ్జిగదిలోనే పారవేశాడని. దనిపోయిన రామిరెడ్డిని కూడా ఆత్మహత్య చేసుకోవద్దని నివారించాడని, ఆ చిరిగినోయిన ముక్కల ద్వారా తెలుస్తోందని పోలీసు అధికారులు తెలియచేశారు. మూడవ వ్యక్తి సత్యనారాయణ ఆచూకీ తెలియలేదు.

పైకెనుసు 11 వరకూ పోలీసు సేవన్ అడిషనల్ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. ఎస్. రామచందర్ దర్యాప్తు జేస్తున్నారు.

రాజమండ్రి పట్టణంలో 1965 లో వ్యభిచార నిర్మూలన చట్టం 274 క్రింద 633 కేసులు, 1966లో 726 కేసులు పెట్టగా వీటిలో 10 నుండి 20 రూపాయల వరకు జరిమానాలు అన్ని కేసులకు విధించారని, అందులో 7 కేసులకు మాత్రం 7 రోజుల పైన శిక్షలు విధించబడ్డాయని తెలుస్తోంది. 1967 సం, ఇంతవరకు 136 కేసులు పెట్టబడినాయి.

శ్రీ వేలూరివారి పాండితీ ప్రతిభకు ప్రముఖుల నివాళి

గుడివాడ ఆంధ్రసలంద సభలో ప్రసంగాలు

గుడివాడ, మార్చి 18

శతావధాని వేలూరి శివరామశాస్త్రి మృతికి సంతాప సూచకంగా గుడివాడలో ఆంధ్ర సలంద ఆధ్వర్యమున నిన్న సంతాపసభ జరిగింది. డా॥ ఆరుపల్లి నారాయణరావు (యం. బి. బి. యస్.) సభకు అధ్యక్షత వహించారు. శ్రీ నారాయణరావుగారు శ్రీ శివరామశాస్త్రి జీవిత విశేషములను గురించి వారి కవిత్వ పాండిత్యములను గురించి, వివరించారు. "ఆంధ్ర భీష్మ" శ్రీ కోట పద్మనాభము శ్రీ వేలూరివారి పాండిత్య ప్రకర్షను గూర్చి శతావధాన విశిష్టతను గూర్చి వారి బహుముఖ ప్రజ్ఞను గురించి ప్రశంసించారు. "మధురకవి" శ్రీ రాకాని నరసింహారావు శ్రీ వేలూరి వారి రచనా విశేషములను ముచ్చటించుచు వారి రచనల నుండి కొన్ని పద్యములను గ్రామ్య ముగ వినిపించారు, దాక్షవు త్రిపురనేని వెంకటేశ్వరరావుగారు శ్రీ వేలూరివారి ప్రతిభావ్యుత్పత్తులను. విశిష్ట కవితా రీతులను బహుభాషా పాండిత్యమును ప్రస్తుతించి సాహిత్య ఎకాడమీ తరపున ప్రగాఢసంతాపమును వెలిబుచ్చారు.

"కవిరాజ సాహిత్య విహారము" తరపున శ్రీ వి. సి. రామస్వామి సంతాపమును వెలిబుచ్చారు. దాక్షవు ఆరుపుల్లి నారాయణ రావుగారు సంతాపతీర్మానమును వారికుటుంబమున కందజేశారు.

మహోపాధ్యాయ శ్రీ వెంకటాల చిన రామస్వామి (ఎం. ఏ) వందన సమర్పణతో సభ ముగిసినది.

పెరటి పెంపకం పోటీల విజేతలు

విజయవాడ, మార్చి 18

గత సంవత్సరం డిసెంబరులో విజయవాడలో నిర్వహించిన పెరటితోటల పెంపకం పోటీలలో గెలుపొందిన వారికి మొన్న యిక్కడ రామమోహన గ్రంథాలయంలో జిల్లా కలెక్టరు శ్రీ జాన్సన్ బహుమతి ప్రదానం చేశారు.

వి. డి. ఓ. లకు, వ్యవసాయ విస్తరణాధికారులకు, సహకార సంఘాల విస్తరణాధికారులకు శిక్షణా తరగతులను ప్రారంభించిన సందర్భంగా బహుమతులు అందజేశారు, ముప్పుగా శ్రీ డి. రామలింగేశ్వరరావు వర్ణచిత్రాలతో ప్రదర్శించారు.

శ్రీ సోమసుందర్ 'బాలాభిరామం' ముద్రిత ప్రతి నావిష్కరిస్తూ మనోహర భావనలో పిల్లల దశనుంచి పెద్దల దశకు పూలవంతెన లాగుంది. మిరియాల రామకృష్ణగారి ఈ రచన అని అభినందించారు, ఆంధ్ర వాఙ్మయంలో వెంకట పార్వతీశ్వర కవుల 'బాల గీతావళి' తో బాల సాహిత్యం మొదలయిందనీ చింతా దీక్షితులు, నార్ల చిరంజీవి, కరుణశ్రీ, కవిరావు, వి. వి. నరసింహారావు ప్రభృతులు పిల్లల కోసం కవితల్లల్లారనీ వివరించారు. వదనంలో ఎన్నో రచనలు బాలల రోజం వెలువడుతున్నాయనీ. అయితే గేయ పద్య రచన తక్కువగా జరుగుతోందనీ అన్నారాయన. శ్రీ రామకృష్ణ కొన్నిగేయాలు పఠించారు.

శ్రీ సోమసుందర్ పిల్లలకు లలితమూ, అమలినమూ, మనోహరమూ అయిన వాతావరణ సృష్టించడం అవసరం, లేకుంటే, వారికి భావి జీవితంలో స్వప్నాలు కరువవుతాయి. సాధారణంగా పిల్లలు ఎదుగుగా ఏది కనిపిస్తే అదే చదువుతారు. కిళ్ళీకొట్టుమీద అదా కర్రెకిచ్చే పుస్తకాలను పిల్లలు చదవకుండా చూడాలి అన్నారు.

శ్రీ మాడభూషి సత్యనారాయణాచార్య 'బాలాభిరామం' బాలురకు కవితా భావనందిస్తోందన్నారు. శ్రీ వేమలకొండ శ్రీహరిరావు, "రామకృష్ణగారి శైలి, వదకాలమూ, బాలుర కందుబాటులో ఉన్నాయి." అని అభినందించారు. వి. హెచ్. మల్లికార్జునరావు "బాలాభిరామంలో కవితా వస్తువులు పిల్లలకు సులభ రచితాలు" అన్నారు. శ్రీ గొర్తి శంకరభాను మాట్లాడుతూ "పెద్దలు సాహిత్యాభిమానంకలిగిఉన్నారంటేఅది చిన్నప్పుడే ఏర్పడి వుంటుంది. చిన్నప్పటి అలవాట్లే పెద్ద వయస్సులో స్థిరంగా ఉంటాయి, 'బాలాభిరామం' పిల్లలకేకాదు, పెద్దలకూ ఆనందాన్ని భూతి కలిగిస్తుంది. చిన్న పిల్లలు లయ కావడం దిస్తారు. పెద్దలయ్యాక, ఆ భావన నందుకుంటారు, మన నృత్య చిత్రణ ప్రధానమయిన నవలలు పిల్లల మనోవికాసానికి సహకరించవు" అన్నారు. శ్రీ సోమంచి సూర్యనారాయణశర్మ మాట్లాడుతూ "ఈ రచయిత ఉపాధ్యాయుడు కనుక కళ మన నృత్యం గుర్తించి, తదనుగుణంగా ఈ గేయాలు రచించగలిగినాడు" అన్నారు. శ్రీ బుజాను సత్యనారాయణ శాస్త్రి, కొంతపల్లి కోటేశ్వరమ్మ తదితరులూ ప్రసంగించారు. శ్రీ మిరియాల రామకృష్ణ దక్షిణభాషా పుస్తక సంస్థ వారికి, ప్రభాత్ పబ్లిషింగ హౌస్‌వారికి కృతజ్ఞత తెలిపారు.

"బాలాభిరామం" పుస్తకావిష్కరణ

కాకినాడ, మార్చి 14

మొన్న సాయంకాలం సాహిత్యలహరి సమావేశంలో శ్రీ మిరియాల రామకృష్ణ రచించిన "బాలాభిరామం" (పిల్లలపాటల పుస్తకం) గ్రంథాన్ని శ్రీ సోమసుందర్ ఆవిష్కరించారు. 1965లో దక్షిణ భాషా పుస్తకసంస్థ (మద్రాసు) వారు నిర్వహించిన పిల్లలపుస్తకాల పోటీలో 'బాలాభిరామం' ఎన్నికై బహుమానం పొందింది. దాన్ని ప్రభాత్ పబ్లిషింగ్‌హౌసు, (తెనాలి)వారిప్పుడు ముద్రణగా శ్రీ డి. రామలింగేశ్వరరావు వర్ణచిత్రాలతో ప్రచురించారు.

శ్రీ సోమసుందర్ 'బాలాభిరామం' ముద్రిత ప్రతి నావిష్కరిస్తూ మనోహర భావనలో పిల్లల దశనుంచి పెద్దల దశకు పూలవంతెన లాగుంది. మిరియాల రామకృష్ణగారి ఈ రచన అని అభినందించారు, ఆంధ్ర వాఙ్మయంలో వెంకట పార్వతీశ్వర కవుల 'బాల గీతావళి' తో బాల సాహిత్యం మొదలయిందనీ చింతా దీక్షితులు, నార్ల చిరంజీవి, కరుణశ్రీ, కవిరావు, వి. వి. నరసింహారావు ప్రభృతులు పిల్లల కోసం కవితల్లల్లారనీ వివరించారు. వదనంలో ఎన్నో రచనలు బాలల రోజం వెలువడుతున్నాయనీ. అయితే గేయ పద్య రచన తక్కువగా జరుగుతోందనీ అన్నారాయన. శ్రీ రామకృష్ణ కొన్నిగేయాలు పఠించారు.

శ్రీ సోమసుందర్ పిల్లలకు లలితమూ, అమలినమూ, మనోహరమూ అయిన వాతావరణ సృష్టించడం అవసరం, లేకుంటే, వారికి భావి జీవితంలో స్వప్నాలు కరువవుతాయి. సాధారణంగా పిల్లలు ఎదుగుగా ఏది కనిపిస్తే అదే చదువుతారు. కిళ్ళీకొట్టుమీద అదా కర్రెకిచ్చే పుస్తకాలను పిల్లలు చదవకుండా చూడాలి అన్నారు.

శ్రీ మాడభూషి సత్యనారాయణాచార్య 'బాలాభిరామం' బాలురకు కవితా భావనందిస్తోందన్నారు. శ్రీ వేమలకొండ శ్రీహరిరావు, "రామకృష్ణగారి శైలి, వదకాలమూ, బాలుర కందుబాటులో ఉన్నాయి." అని అభినందించారు. వి. హెచ్. మల్లికార్జునరావు "బాలాభిరామంలో కవితా వస్తువులు పిల్లలకు సులభరచితాలు" అన్నారు. శ్రీ గొర్తి శంకరభాను మాట్లాడుతూ "పెద్దలు సాహిత్యాభిమానంకలిగిఉన్నారంటేఅది చిన్నప్పుడే ఏర్పడి వుంటుంది. చిన్నప్పటి అలవాట్లే పెద్ద వయస్సులో స్థిరంగా ఉంటాయి, 'బాలాభిరామం' పిల్లలకేకాదు, పెద్దలకూ ఆనందాన్ని భూతి కలిగిస్తుంది. చిన్న పిల్లలు లయ కావడం దిస్తారు. పెద్దలయ్యాక, ఆ భావన నందుకుంటారు, మన నృత్య చిత్రణ ప్రధానమయిన నవలలు పిల్లల మనోవికాసానికి సహకరించవు" అన్నారు. శ్రీ సోమంచి సూర్యనారాయణశర్మ మాట్లాడుతూ "ఈ రచయిత ఉపాధ్యాయుడు కనుక కళ మన నృత్యం గుర్తించి, తదనుగుణంగా ఈ గేయాలు రచించగలిగినాడు" అన్నారు. శ్రీ బుజాను సత్యనారాయణ శాస్త్రి, కొంతపల్లి కోటేశ్వరమ్మ తదితరులూ ప్రసంగించారు. శ్రీ మిరియాల రామకృష్ణ దక్షిణభాషా పుస్తక సంస్థ వారికి, ప్రభాత్ పబ్లిషింగ హౌస్‌వారికి కృతజ్ఞత తెలిపారు.

ఏర్ కండిషన్ డీలక్స్ రైలు

కలకత్తా, మార్చి 18

హౌరా-మద్రాసు, మధ్య ఏప్రిల్ 3 నుండి హౌరా-బొంబాయిల మధ్య ఏప్రిల్ 4 నుండి ఏర్ కండిషన్ డీలక్స్ రైలు నడవనుంటుందని ఆగ్నేయ రైల్వే మండలాధికారులు ప్రకటిస్తున్నారు. వారాని కొకసారి నడిచే ఈ టీలక్స్ ఎక్స్‌ప్రెస్ హౌరా నుండి మద్రాసుకు ప్రతి సోమవారం ఉదయం 7 గంటలకు బయలుదేరి, మరుసటిరోజు రాత్రి 8-30 గంటలకు మద్రాసు చేరుతుంది.

మద్రాసు నుండి హౌరాకు బయలుదేరే డీలక్స్ రైలు ప్రతిశనివారం ఉదయం 8.45 కు బయలుదేరి మరుసటిరోజు రాత్రి 10-24 గంటలకు హౌరా చేరుతుంది. ఈ రైళ్ళలో ఏర్ కండిషన్ సౌకర్యాలుండేవి. మొదటితరగతి ప్రయాణీకులకు మాత్రమే. మొదటితరగతి పెట్టెలుకాక రైలులో ఒక్క రెండు బయర్ల బోగీలకటి, మూడుబయర్ల స్లీపర్‌కోచ్ ఒకటి వుంటాయి.

ఆర్. ఎం. ఎస్. ఏర్పాట్లలో ఆంధ్ర సర్కిల్‌కు తీవ్ర అన్యాయం

ఆర్.ఎం.ఎస్. 3వ తరగతి, 4వ తరగతి యూనియన్‌ల సంయుక్త సమితి తీర్మానం

రాజమండ్రి, మార్చి 18

రైల్వేస్టేషన్ పాలాలపై ఆర్.యం.యస్. ఆఫీసుకు భవనాలు కట్టించడంలోను, కొత్త స్టాండర్డ్ మెయిల్ వాన్లను కేటాయించడంలోనూ, రైల్వేస్టేషన్లవద్ద ఆర్. యం. యస్. సిబ్బందికి ఇళ్లు, విశ్రాంతిగదులు కట్టించడంలో అవసరమైన చోట్ల కొత్తస్టాండింగ్, ట్రాన్సిట్ సెక్షన్లను ప్రారంభించడంలోనూ, వివిధ స్లైట్‌పాలాల మధ్య తపాలా సంచులను మార్చిడి చేసుకోవలసిన రైలుస్టేషన్లలో వేరే మార్గాలను, లేక బస్సులను యేర్పాటు చేయడంలోనూ ఆంధ్ర సర్కిల్‌కు బాలా రోజులుగా జరుగుతున్న అన్యాయం ఇప్పటికీ కొనసాగుతూవుందని ఆంధ్ర సర్కిల్ ఆర్. యం. యస్. 3వతరగతి ఎంప్లాయీస్ యూనియన్, ఆంధ్ర సర్కిల్ మెయిల్ గార్డుల నాల్గవ తరగతి ఆర్. యం. యస్. ఎంప్లాయీస్, యూనియన్‌ల సంయుక్త సమావేశం విమర్శించింది.

తీర్మానంలో ఇంకా ఇలా వుంది.

బడ్జెట్‌లో ఇందుకు తగినంత డబ్బు కేటాయించడంలేదు. ఆంధ్ర సర్కిల్ మెయిల్ వాన్లు కేటాయిస్తూ, పెరుగుతున్న ఆర్.యం.యస్ సిబ్బంది అవసరాలపట్ల ప్రభుత్వం ఏ మాత్రమూ శ్రద్ధ వహించడం లేదు.

ఈ ఉపేక్షవల్ల ఆర్.ఎం.ఎస్. సిబ్బంది ఆరోగ్యమూ సామర్థ్యమూ దెబ్బతినడమే కాక, ప్రజల ప్రయోజనాలకు కూడా తీవ్రమైన హాని కలుగుతోంది.

ఆంధ్ర సర్కిల్‌లోని ఈ అధ్వాన్నస్థితిలో మార్పు లేదనానికీ, పని పరిస్థితులను మెరుగుపరచడానికీ, ఆంధ్ర పోస్టుమాస్టర్ జనరల్‌కు, న్యూఢిల్లీలోని తంతి తపాలాశాఖ డైరెక్టర్ జనరల్‌కు ఆంధ్రసర్కిల్ తీవ్రతరం తీవ్రమవేలసిన వర్తమానం పంపిస్తూ నవివరమైన విజ్ఞప్తి పత్రాలను సమర్పించాలని ఈ సంయుక్తసమావేశం నిర్ణయిస్తోంది.

ఈ సమస్యల పరిష్కారానికై కృషి చేయవలసినదిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులకందరికీ విజ్ఞప్తి పత్రాలను పంపాలని కూడా సమావేశం నిర్ణయిస్తోంది,

ఇన్ని వేల్కొన్న తపాలా కోర్కెలను సాధించుటకై ఆంధ్రసర్కిల్‌లోని ఆర్. యం. యస్. ఉద్యోగులు క్రింది కార్యక్రమాన్ని అమలు జరిపాలని సమావేశం నిర్ణయిస్తోంది.

1. ఆంధ్ర ఏ. యం. జి. కి తంతి సందేశాలు పంపే విజ్ఞప్తి పత్రాలపై సంతకాల సేకరణ ఉద్యమం నడుపుతారు.

2. సర్కిల్ కార్యదర్శులు నిర్ణయించిన రోజున తపాలా డైరెక్టరు జనరల్‌కు తంతితపాలాలను నిర్వహించే కేంద్ర పంక్తికి టెలిగ్రాములను పంపారి.

(3) సర్కిల్ కార్యదర్శులు నిర్ణయించే నెలలో వేతనాల సమ్మె చేయటం.

(4) అవసరమయితే నిరంతరనల ప్రకారం ఎన్ కార్యక్రమం అమలు జరిపేందుకై ఆంధ్ర సర్కిల్ సమావేశం ఏర్పాటు చేయాలి.

ఆంధ్ర సర్కిల్ అభివృద్ధికై జరిగే ఈ ఆందోళనలో ఆర్. యం. యస్. ఉద్యోగులంతా చురుకుగా పాల్గొనాలని సమావేశం కోరుకుంది."

ఆర్. డి. యం. స్కీమ్ రద్దుకై డిమాండ్

సమావేశం ఈ సందర్భంలో క్రింది తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

"రీజియనల్ డైరెక్టర్ ఆఫ్ మెయిల్స్ ఎత్తకం ఆర్. యం. యస్.లో నామర్థ్యాన్ని పెంచడానికి బదులు అసమర్థతకు పురికొల్పుతోంది చేస్తున్నందువల్లనూ, రైల్వేశాఖతో సమన్వయానికికానీ, మెయిల్ ఏర్పాట్లను క్రమబద్ధం చేయడానికిగల ఈఎత్తకం ఏ విధంగాను ఉపయోగపడనందువల్లనూ, కొత్త సెక్షన్ ఏర్పాటు మెయిల్ నెట్‌వర్క్‌నష్టాలు పెంపు మొదలగువాటికి సంబంధించిన సిఫార్సులను అమలు జరపడంలో సరకన్ రీజియనల్ డైరెక్టర్ ఆఫ్ పోస్ట్స్ ఆంధ్ర సర్కిల్‌వల్ల తీవ్రమైన ఎక్కడా వైఖరి వహించి అసాధారణమైన జాప్యం చేస్తూ వున్నందువల్లనూ, ప్రభుత్వం వెనువెంటనే ఆర్. డి. యం. స్కీమును రద్దుచేయవలసిందిగా ఈ సమావేశం కోరుతోంది."

శ్రీ కుమారన్ ప్రసంగం

సమావేశంలో పార్లమెంటు సభ్య

రేడియో

బుధవారం — మార్చి 22
శక 1888 ★ చైత్ర : 1

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం- సుప్రభాతం-ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 ఆం.వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 బజారుధరలు; 6.55 విరామ సంగీతం; 7.00 తె. వా; 7.15 సుస్వర శేఖరం; 7.45 హిందీ పాఠము; 8.00 ఆం. వా; 8.15 హిం.వా; 8.30 వయోలిన్; 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికులకు; 1.00 మహిళా సమాజం; 1.30 ఆం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలితసంగీతం; 6.00 ఆం. వా; 6.05 ప్రాం.వా; 6.15 వాద్యబృందం; 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 పంటసీమలు; 7.00 తె.వా; 7.15 బ్రిడ్జ్ ప్రాముఖ్యము; 7.30 పరిమిత కుటుంబం; 7.40 ఈనెలపాట; 7.45 లలిత సంగీతం; 8.00 నాటిక; 8.30 చిత్రతరంగిణి; 9.00 ఆం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 ఢిల్లీనుండి రిలే; 9.45 ఆకృతి వర్షిణి; 10.30 ఆం. వా; 10.35 జన గణ మన - సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం-సంగీత స్వరాలు; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 వార్తాగోష్ఠి; 7.00 తె. వా; 7.15 సుస్వర శేఖరం; 7.45 శాస్త్రీయ సంగీత; 8.00 ఆం. వా; 8.15 హిం. వా; 8.30 వయోలిన్; 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికులకు; 1.00 మహిళా సమాజం; 1.30 ఆం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 అష్టావధానం; 5.50 వచ్చకనం; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా; 6.15 ప్రాం.వా-ఉర్దూ; (హైదరాబాద్ - కడపలు మాత్రమే) 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 వ్యావసాయిక విమర్శలు; 7.00 తె. వా; 7.15 బ్రిడ్జ్ ప్రాముఖ్యము - ప్రసంగం; 7.30 భారత దర్శనము; 7.35 విరామ సంగీతం; 7.45 కాలక్షేపం - జరుగుతున్న సంఘటనలు ప్రసంగం; 7.55 విరామ సంగీతం; 8.00 ఆనంద ప్రశ్న - నాటిక; 9.00 ఆం. వా; 9.15 ఉ. భా. 9.30 ఆంగ్లమున; 9.45 సంగీత శకిణ; 10.00 ఉర్దూ కార్యక్రమం 10.30 ఆం. వా; 10.35 హిం. వా; 10.40 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలోసై)

సా॥ 5.30 నుండి రాత్రి 10.40 వరకు
శనివారములు మాత్రం
సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.8 మీ. (930 కిలోసై.)

సా॥ 5.30 నుండి రా॥ 10 40 వరకు

33.42 మీ (8955 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
6.00 హై. ఎ. వలె; 7.45 సమాప్తి;
49.02 మీ (6120 కిలోసై)
8.00 హై ఎ. వలె. 9.00 సమాప్తి.
42 02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
మధ్యాహ్నం: 12.00 హై. ఎ. వలె; 2.10 గానసుధ; 2.20 హై. ఎ. వలె; 2.30 ప్రసార సమాప్తి.
62.50 మీ (4800 కిలోసై)
సాయంత్రం: 5.30 హై.ఎ. వలె: 7.00 తె. వా; 7.15 హై. ఎ. వలె; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీత 9.30 హై. ఎ. వలె; 9.45 సుస్వర శేఖరం: 10.30 హై. ఎ. వలె; 10.40 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం, సంగీత గానం; 6.40 ఆం. వా; 6.45 విరామసంగీతం; 7.00 తె. వా; 7.15 సంగీత సుధ; 7.30 అహింసయిన్; 8.00 ఆం. వా; 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నము: 11.55 ప్రాంతీయ తెయిదినిక్; 1.00 ఆంగ్లం; 1.30 ఆం వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

(5.30 నుండి 6.40 వరకు 60.98 మీ. మాత్రమే)

సాయంత్రం 5.30 ఆంగ్లం; 6.00 ఆం.వా; 6.05 ప్రాంతీయ తెయిదినిక్; 6.20 వాతావరణసూచన - స్థానిక ప్రకటనలు. 6.45 విరామసంగీత; 7.00 తె వా. 7.15 చిత్రగానము; 7.30 యువావిర్భావికలు; 8.00 అనంత ప్రశ్న (నాటిక); 8.30 వాద్యగోష్ఠి, 9.00 ఆం. వా. 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 ఆంగ్లం; 10.30 ఆం. వా; 10.35 వాతావరణ సూచన, ప్రసారి సమాప్తి.

గుంటూరుజిల్లా గ్రంథాలయ సంఘ కార్యవర్గ సభ్యుల సమావేశము ది 24-3-67 న మధ్యాహ్నం 3 గంటలకు నరసరావుపేటలో జి. యల్. యస్. ఏ. కళా గ్రంథాలయ ఆవరణలో జరుగుతుంది.

గౌతంపూర్‌లో సత్వరం మంచినీటి సరఫరా ఏర్పాట్లు

బొగ్గుగనుల యాజమాన్యానికి వర్కర్సు యూనియన్ విజ్ఞప్తి

కొత్తగూడెం, మార్చి 18

గౌతంపూర్ కమ్యూనిస్టుకాలనీలో మార్చి 12న జరుగబోయే పార్టీసభ్యత్వం గురించి తదితర రాజకీయ రిపోర్టులు గురించి చర్చించారు. సమావేశానికి ఎట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి. రాజేశ్వరరావు హాజరయినారు. తమపరి ఈ క్రింది తీర్మానాలు నామోదించారు.

శ్రీమతి వినులాచేనిగారి ఆకస్మిక మరణం పట్ల సంతాపం తెలిపారు.

గౌతంపూర్‌లో మంచినీటి సమస్యలు సరిగా లేదు. మంచినీటి సప్లయి గురించి రెండు సంవత్సరముల క్రితం అమరజీవి శ్రీ వకల్‌రావు మేనేజ్‌మెంటుతో సంప్రదింపులు జరిపినమీదట "7 సాఫ్టు" నీరు తెప్పించి గౌతంపూర్‌కు మంచినీరు సప్లయి చేస్తామని వాగ్దానం చేయబడింది. పైపులు వగైరా వేసికూడా, నీరు సప్లయి చేయనందులకు ఈ సమావేశం తన తీవ్ర విచారం వెలిబుచ్చుతూ, వాలా తొందరలో "7 సాఫ్టు" నీరు సప్లయి చేయగలందులకు మేనేజ్‌మెంటుతో తీవ్ర కృషి చేయవలయునని కోరారు.

గౌతంపూర్‌లో "నెహ్రూ మెమోరియల్ జిల్లా పరిషత్ సింగరేణికాలనీస్ హైస్కూల్" శ్రీ ఏలం వంజీవరెడ్డిచే శంకుస్థాపన చేయబడి చాలా కాలమయింది దాని కట్టడం ఇంకా ప్రారంభం చేయలేదు గావున, దానిని ప్రారంభము చేయించవలసిందిగా సింగరేణి కాలరీస్ మేనేజ్‌మెంటు వెంటనే కృషి చేయవలెనని కోరారు.

కార్మికులు, కార్మికేతర ప్రజలు నివసించే పేటలలో, కూలీలైన, గాజులరాజు బస్తీ, వినాయకహాల్, దుర్గమ్ బస్తీలలో నీటి కొరత చాలా యున్నది. ఇందువలన రెండు, రెండున్నర మైళ్ళ దూరంలోగల "హైదాఫీస్ "వవర్‌హౌస్"లవద్దకు ప్రజలువెళ్ళి నీరు తెచ్చుకుంటున్నారు. గతమూడు సంవత్సరాల నుండి నీటి కొరత యుందని తెలిసికూడా, కంపెనీ అధికారులు తెలియనట్లుగా నటించుచున్నారు.

అధికారులపద్దకు రాయబారం

మంచినీటిబాధపడలేక మార్చి 13న వివిధ బస్తీల నుండి స్త్రీలు, పిల్లలు, పెద్దలు అందరూ కలసి కంపెనీ హైదాఫీసు వద్దకు ఊరేగింపుగా పోయి తాము పడుచున్న బాధలు తెలియ జేశారు. దానిపై ఎ. సి. టి. యు. సి. ప్రతినిధులు మరియు సింగరేణి కాలరీస్ వర్కర్సు యూనియన్ వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రీ చిట్యాల రాజయ్యయాని ప్రతినిధులు శ్రీ జి. లక్ష్మయ్యలు కంపెనీ చీఫ్ ఇంజనీరుతో నీటికొరత గురించి వివరించారు. దానితో పాటు మనుగుబోట్ల నివాసంలో గూడా తెలియజేయమని, యిన్నుపయోగిస్తున్నటువంటివి సరిపోవటంలేదు. అందులకై మరుగుబోట్లు క్రొత్తగా కట్టవలయునని సూచించారు.

తమవంతు కంపెనీ అధికారులు ఈ సమస్యలపై సరియైన విధముగా ఆలోచించి మేగు సరఫరాలమని హామీ యిచ్చినారు.

పెద్దాపురంలో దొంగతనాలు

పెద్దాపురం, మార్చి 16

పెద్దాపురం దగ్గాపేటలో ఇటీవల యస్. ఆర్. వి. గజపతిరాజుగారి 3 యేళ్ళ అమ్మాయి మెడలోవున్న తులం బంగారం గొలుసు సైకిల్‌పైవచ్చి తెంపుకొని దొంగ పారిపోయినాడు.

సారా రాఘవంద్రం మనుమరాలు. యింటి ముందువున్న బంగాయివర్తమానాగా, సైకిల్‌పై వచ్చినకామలాంగానుపనకైన్ త్రి వుకోనిదొంగ పారిపోయినాడు. పెద్దాపురంలో ఈ విధంగా గత 3-4 నెలల నుండి దొంగతనాలు విపరీతముగా జరుగుచున్నవి. పోలీసువారు దర్యాప్తు చేస్తూనేవున్నారు. దొంగలు దొరుకుటలేదు. ప్రజలు భీతి చెందుతున్నారు. (వి. వి.)

గుంటూరు జిల్లా మాజీ సైనికులబోర్డు

గుంటూరు, మార్చి 18

గుంటూరుజిల్లా కైలర్సు, పోల్డ్స్ ఎయిర్‌మెయిన్ బోర్డు ఎక్స్‌అఫీషియో సభ్యులుగా యీ క్రింద తెల్పిన జిల్లా అధికారులుగాక, ఈ క్రింద తెల్పిన అనధికార సభ్యులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు 1.4.66 నుండి మూడు సంవత్సరముల కాలం నామినేటు చేసినారు. శ్రీయుతులు అధికారుల పేరాలు: ఎస్. వి. రత్నం, జి. తోలన్, వి. కుచేలరావు ఎస్. వి. ఎస్. జట్టి వై. అబద్దయ్య ఎస్. ఎమ్. అన్సారి వైస్‌ఛైర్మెన్, జిల్లా కలెక్టరు, ఛైర్మెన్, జిల్లా ఎంప్లాయిమెంటు ఆఫీసర్, శ్రీకర్రలు జిల్లా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, జిల్లా ఎన్యుమరేషన్ ఆఫీసర్, డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ ఆన్ స్టాంబుతైర్ క్లర్, ఆఫ్ ఇండస్ట్రీస్ కామర్సు, గుంటూరు తెనాలి, ఒంగోలు, నర్సారావుపేట, తెనాలి డివిజనల్ ఆఫీసర్లు నలుగురూ.

సభలు-సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద సూపరింటెండెంట్ కార్యవర్గ సమావేశం 26-3-67 వ తేదీన మధ్యాహ్నము 3 గంటలకు ఏలూరులో అంజూమాన్ లైబ్రరీలో జరుగుతుంది.

మంత్రిరామస్వామికి పెద్దాపురం సమితి సన్మానం

పెద్దాపురం, మార్చి 17

పెద్దాపురం పంచాయతీ సమితి అధ్యక్షులు, శ్రీ పంతం రాజారావు, పంచాయతీ రాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామికి సన్మానం జరిపారు.

ఎలుపు ఆధికారులు, అనధికారులు ఆ సభకు హాజరైనారు.

మంత్రి మాట్లాడుతూ పంచాయతీలలో ఆయా పనులకు కంట్రాక్టర్లుగా వున్నవారు సకాలంలో పనులను పూర్తి చేయకపోవుట వల్ల చాలాపనులుఆగిపోతున్నవని ఆకంట్రాక్టర్లనుసరద్దుచేసి అవసరాలయితే ప్రత్యేకంగా అలా జి.ఓ.ను పాసుచేయవలసి వస్తుందన్నారు.

కాలేజి గురించి మాట్లాడుతూ కాలేజికావలసిన నిధితై గ్రామాలలో వున్నవారు కూడా చందాలు యిచ్చి ప్రోత్సహించాలన్నారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ యన్.బి.సి. సత్యనారాయణరావు కూడ సభకు వచ్చారు.

జగ్గన్న తమ్మాపురంగ్రామంలోమంచినీరు లేక ప్రజలు పడుతున్న బాధలు గురించి ఆ గ్రామ సర్పంచ్ శ్రీ యన్నం నారాయణమూర్తి మంత్రికి తెలియజేసారు.

అనంతరం అల్పాహార విందు జరిగినది. (వి. వి.)

కొత్త శాసనసభ్యులకు భీమవరంలో సన్మానం

భీమవరం, మార్చి 17

భీమవరం తాలూకానుండి మూతనంగా శాసనసభ్యులుగా ఎన్నికైన శ్రీ కలిదండి విజయనరసింహరాజు, శ్రీ కర్రపెద్ది కనుమేశ్వరరావు, శ్రీ భూపతిరాజు విజయకుమార్ గౌరవార్థం మానేపల్లి సూర్యమాణిక్యం మరియు నాగభూషణం అండ్ బ్రదర్స్ వారు 15 వ తేదీ రాత్రి విందు జరిపారు. స్థానిక పట్టణంలోని రాజకీయ నాయకులు, పత్రిక విలేకరులు హాజరైనారు. (వి. వి.)

విజయవాడ శ్రీ విద్యానికేతన్‌లో శ్రీ వేలూరి శివరామశాస్త్రిగారి ఆకస్మిక మరణమునకు విచార సూచకంగా 18 వ తేదీన సంతాప సభ జరిగింది.

శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్య

(రాజమండ్రిలో ఆంధ్రకేసరి యువజన సమితి ఆధ్వర్యాన ఈనెల 20 న శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్య జయంతి జరుగుతున్న సందర్భంలో ఆయన జీవిత సంగ్రహాన్ని ప్రచురిస్తున్నాము -సం.)

వేదిభావాలతో, వాదికలంతో "నవశక్తి" జయభారత్." "ఎదుగు" మొదలగు పత్రికలను నడిపి జర్నలిస్టుగా ఆంధ్రలోకానికి పరిచితులూ, యువజనులలో చైతన్యాన్ని కలిగించి, సాంఘిక, రాజకీయ, ప్రజాసేవ, రచనా వ్యాసంగాలలో వారి అభిరుచులను పెంపొందింపజేసి యువజనులకు పరిచితులు, ఆకాశ్ హింద్ ఫౌజు విషయమూ నేతాజీసుభాస్ చంద్రబోస్ ఆంధ్రలో పర్యటించినపుడు ఆయనకు అండదండలిచ్చిన నాయకుడుగా సుపరిచితులు, వీరే శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్య. వీరు సల్పిన దేశసేవ నిస్వార్థమైనది, అహాన్ని విస్మరించి, జానే భారతీయులంతా, అనుకొంటూ, ఉద్యమంలో తానొక భాగంగా వ్యవహరించిన వ్యక్తి అన్నపూర్ణయ్య.

"దేశ చరిత్ర అంటే ఆదేశంలోని మహాపురుషుల చరిత్రమే" అన్నాడు కార్లయిల్.

యీ నాందాన్లు రైతులపై జరిగిన దారుణ దురాగతాలూ-కాశీపట్నం రైతు సమస్యలూ-మొదలగు అనేక విషాద ఘట్టాలలో న్యాయంకోసం పోరాడి, తన కర్తవ్యమును, నక్రమముగా నిర్వహించుకుపోయిన నిర్విరామశ్రామికుడు అన్నపూర్ణయ్య.

సాంఘికరంగంలోకూడా వీరు చైతన్యాన్ని కాంక్షించారు, విధవా వివాహాలను, కాంతత వివాహాలనూ ప్రోత్సహించారు.

వారిగాహ్యూదయంలోనికిపొచ్చుకొనిపోయి రక్తాన్ని పొంగించే భావ, సామాన్యులందరికీ అర్థమయ్యే సరళశైలి వాడేవారు అన్నపూర్ణయ్య.

"మీరు తొందరపడి చదువుమాని నాన్ కో-ఆపరేషన్‌లో చేరవద్దు. మనం చాలా ఇబ్బంది పడతాం" అని అన్నటికింకా కాపురానికిరాని భార్య రమణమ్మగారు వ్రాసిన ఉత్తరాన్ని "అదే ఆమె భర్తను వ్రాసుకొన్న ప్రథమ ప్రేమలేఖ" అని వ్యాఖ్యానించారు. "కోరిపెండ్లాడినకొమ్మయొక్క ప్రథమ కోర్కెగా బీదరికం, ఇబ్బందులూ, కష్టాలూ ఇమిడ్చి వ్రాసిన లేఖను, 'ప్రేమ లేఖ'గా భావించడం - భావించగలగడం అన్నపూర్ణయ్యగారికే చెల్లింది.

"రాజోలు తాలూకాలో పోలీసు దురంతాలు" అనిఅచ్చువేసిన పుస్తకంలో "ఒక్కమాట" అంటూ వ్రాసిన వాటిలో కొన్ని మాటలివి, "జాతి, మత, లింగభేదాలు పాటించబడవు. అని మన స్వతంత్ర భారత రిపబ్లిక్ ప్రజాశీక ఎంతో గ్రావ్యంగాజాకాపుంచింది. బౌను, ముమ్మాటికీ అంతే, తమ లౌకికత్వ, పురుషభేదం, హిందూ క్రైస్తవ భేదం. బాలవృద్ధభేదం ఏ మాత్రంలేదని అందర్నీ భేదరహితంగా మాడేశాయి. అందర్నీ పరిపాలించే "అందులోనే మరొక చోట" స్వతంత్రం వచ్చాకకూడా పోలీసు రాజ్యం స్వైరవిహారం చేస్తుందని స్వప్నమందైనా తలచామా మనం?" అన్నాడుఅన్నపూర్ణయ్య నిర్భయంగా.

"అక్కడ విదేశాలలో భారత ప్రియతమ ప్రజానాయకుడు జహ్వర్ పండితుడు జైత్ర యాత్రలుచేస్తూ, జోహార్లూ, పుష్పహారాలూ మంగళహారతులూ అందుకుంటున్నారు"— "ఇక్కడ స్వదేశంలో అతని ఆధ్వర్యం క్రింద నడిచే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాలే లాఠీప్రయోగాలూ, గృహదహనాలూ, మానవతులకు మానభంగాలూ, నలక్షణంగా సాగిస్తున్నాయి." అంటూ ధంకా బజాయించారు అన్నపూర్ణయ్య.

యువజన సంఘాలను నడిపించడం - అనధికార కమిటీలను వేసి దురంతములు జరిగినచోట విచారణలు జరుపడం - నివేదికలను ప్రచురించడం - పత్రికలలో ప్రచురించడం-ఇవి అన్నపూర్ణయ్యగారు వినియోగించిన ఆయుధాలు చక్కని వాగ్ధాటి - అంతకన్నా చక్కటి కలం - ఇవి వీరి ఆభరణాలు.

ఆంధ్ర రాష్ట్ర అవతరణకై ఆహ్వానించిన అమరజీవి, శ్రీరాములు మరణవార్తతో అట్టుడికిపోయిన ఆంధ్రులకు శ్రీరాములు ఆశించిన మనసు దక్కలేదు" అని ఆక్రోశించారు అన్నపూర్ణయ్య. అనాడు రాజమండ్రి ప్రజల ముందు నిలిచి గోదావరి బ్రిడ్జివద్ద రైలు ఆగిపోయినప్పుడు ఆ రైలు ఎక్కి ఆ రాత్రి ఆ ప్రదేశానికి వెళ్ళి, ఆ రాత్రి ఆ ప్రదేశంలో ఆ రాత్రి ఆ ప్రదేశంలో ఆ రాత్రి ఆ ప్రదేశంలో

అమెరికా గూఢచారిసంస్థ నిధులు పొందే సంస్థలతో ఉప ప్రధాని, వాణిజ్య మంత్రుల సంబంధం

లోక్‌సభలో సభ్యుల నిశిత విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 20

భారతదేశంలోని కొన్ని సంఘాలకూ, సంస్థలకు అమెరికా గూఢచారిశాఖ నుండి నిధులు అందినమాట వాస్తవమేనని విదేశాంగ మంత్రి శ్రీ యం. సి. చాగ్లా నేడు లోక్‌సభలో అంగీకరించారు. అమెరికా గూఢచారిశాఖ నిధులు స్వీకరించే సంస్థలతో ఉపప్రధాని మురార్జీదేశాయికి, కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ దినేష్ సింగ్‌కు సంబంధాలుఉన్నాయని సభ్యులు నిశితంగా విమర్శించారు.

భారతదేశంలోని కల్చరల్ ఫ్రీడమ్ కాంగ్రెస్, ఢిల్లీలోని ఇంటర్నేషనల్ యూత్ సెంటర్, వరల్డ్ అసెంబ్లీ ఆఫ్ యూత్ అనే సంస్థలకు అమెరికా గూఢచారి శాఖనుండి నిధులు వచ్చినట్లు అమెరికా పత్రికల వార్తల వల్ల తెలుస్తున్నదని శ్రీ చాగ్లా అన్నారు.

అమెరికా గూఢచారి శాఖ కార్యకలాపాలపై నేడు లోక్‌సభలో అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ శ్రీ చాగ్లా పై విధంగా చెప్పారు.

ప్రశ్నోత్తరాల వ్యవధికి కేటాయించబడిన 1 గంటలో 35నిమిషాపాటు ఈఒక్క ప్రశ్నకే సమయం తీసుకొన్నది. ఈ సందర్భంలో సభ్యులు లేవనెత్తిన అనేక పాయింట్ ఆఫ్ ఆర్డర్లను స్పీకరు త్రోసిపేశారు.

ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయీ, వాణిజ్య మంత్రి శ్రీ దినేష్ సింగ్‌కూ, అమెరికా గూఢచారిశాఖనుండి నిధులు పొందే సంస్థలతో సంబంధం వున్నదని సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

ఇటీవల జనరల్ ఎన్నికల సందర్భంలో అమెరికా గూఢచారిశాఖ నిధులు భారతదేశంలోకివిపరీతంగా ప్రవహించలేదా? 44 మంది అభ్యర్థులకు కాముకులను ఓడించడానికి ఈ నిధులను భారీఎత్తున ఉపయోగించలేదా? అని సభ్యులు మంత్రిపై ప్రశ్నల వర్షం గుప్పించారు.

ఈ ప్రశ్నకు మంత్రి శ్రీ చాగ్లా సమాధానం చెబుతూ సభ్యులు ఇలాంటి ఆరోపణలకు దిగరాదన్నారు. ఎన్నికలకుగానీ, లేదా ఏ ఇతర సంస్థల ఉపయోగానికిగానీ విదేశీద్రవ్యం భారతదేశంలోకి రావడానికి ప్రభుత్వం అనుమతింపదని తాను సభకు హామీ ఇస్తున్నానన్నారు.

ఏ సభ్యుడైనా ఈ విషయంలో నిర్దిష్టమైన సమాచారంఇస్తే తాను పరిశీలించగలనని చెప్పారు.

మురార్జీ సంజాయిషీ

ఈ ప్రశ్నకు ఉపప్రధాని శ్రీ మురార్జీ సంజాయిషీ చెప్పుతూ వరల్డ్ అసెంబ్లీ ఆఫ్ యూత్ అనే సంస్థకు భారతదేశంలో ఒక బ్రాంచీ ఉన్నదని, ఆ సంస్థ భారతదేశంలో యువకుల సౌభాగ్యార్థం ఒక అంతర్జాతీయ భవనాన్ని నిర్మిస్తున్నదని, దీనికి సంబంధించిన ధర్మకర్తృత్వ సంఘంలో తాను స్వైతం ఒక సభ్యుడినని చెప్పుకున్నారు. దీనితో ప్రతిపక్షసభ్యులు"సిగ్గుసిగ్గు"అని కేకలు వేశారు. దీనికి మురార్జీదేశాయ్ ఆగ్రహంతో ఏవిషయాన్నీ అర్థంచేసుకోకుండా సిగ్గు సిగ్గు అని అరచేవాళ్లే సిగ్గు పడవలసి వుంటుంద"న్నారు.

ఈభవననిర్మాణానికివిదేశాలనుండిఏవైనా విరాళాలు వచ్చాయా? అని తాను మేనేజింగ్ ట్రస్టీ శ్రీ రామకృష్ణ బజాజ్‌ను అడిగానని, జర్మనీ నుండి, అమెరికా నుండి కొంత మొత్తం విరాళం వచ్చిందని ఆయన తనకు చెప్పాడనీ శ్రీ మురార్జీ అన్నారు.

అయితే ఈ ధనం అమెరికా గూఢచారి శాఖ ద్వారా వచ్చిందేమో పరిశీలించవలసినదిగా తాను శ్రీబజాజ్‌ను కోరాననీ, దీనిని తెలుసుకొనడానికి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. అమెరికా గూఢచారిశాఖ నుండి నిధులు అందితే వాటిని త్రిప్పి పంపవలసిందిగా తాను శ్రీ బజాజ్‌కు చెప్పానని మురార్జీ అన్నారు.

అమెరికా గూఢచారి శాఖ నుండి నిధులు పొందే సంస్థలలో శ్రీయుతులు మురార్జీ దినేష్ సింగ్‌లకు సంబంధం ఉన్నదని సభలో విమర్శలు వచ్చిన సమయంలో శ్రీ దినేష్‌సింగ్ సభలో లేరు.

తదనంతరం శ్రీ సింగ్ స్వైతం సంజాయిషీ ఇవ్వడానికి లేవగా ఆయన ప్రశ్నోత్తరాల సమయం అనంతరం ప్రకటన చేయవచ్చునని ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరంచెప్పారు.

తర్వాత స్పీకరు మరొక ప్రశ్న తీసుకొన్నారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ హిరేన్ ముఖర్జీ, ఎస్. ఎస్. పి. సభ్యులు శ్రీ శాస్త్రి పెట్నాలెకర్ వేసిన ప్రధాన ప్రశ్నకు విదేశాంగ మంత్రి శ్రీ చాగ్లా సమాధానం చెప్తూ అమెరికా గూఢచారిశాఖ అమెరికాలోని వివిధ సంస్థలకు నిధులు ఇస్తున్నదనీ, ఆ సంస్థలు ఆ నిధులను ఇతర దేశాలలోని వ్యక్తులు అమెరికా పర్యటించేందుకు వివిధ కార్యకార్యక్రమాల్లోపాల్గొనేందుకు వినియోగిస్తున్నవనే విషయాన్ని అమెరికా పత్రికల ద్వారా భారత ప్రభుత్వం తెలుసుకొన్నదని అన్నారు. భారత దేశంలోని కొన్ని సంస్థలకు స్వైతం ఈ నిధులు చేరుతున్నవని తెలుపుతూ ఆ పత్రికలు ఈ సంస్థల పేర్లను వెల్లడించాయని ఆయన అన్నారు. అమెరికా గూఢచారి శాఖనుండి ఈ నిధులు అమెరికా సంస్థలకు చేరుతున్నాయని తెలియక ఇతర దేశాలలోని సంస్థలలాగే భారతీయ సంస్థలుకూడా ఈ నిధులను అమాయకంగా స్వీకరించాయని ఆయన అన్నారు.

అమెరికా గూఢచారిశాఖ చెప్తున్నట్లు నిన్నటికార్యక్రమాలన్నీ రహస్యంగా కొనసాగేవనీ, అంతర్లీన అని మా మూ ఉగా కూడా అంతులేనట్టివనీ ఆయన అన్నారు. ఏ పైన పట్టికా భారతీయ ప్రయోజనాల సంరక్షణకు ప్రభుత్వం నిర్వర్తించడం నిమగ్నమైనదని తాను నిర్వర్తించడం నిమగ్నమైనదని తాను నిర్వర్తించడం నిమగ్నమైనదని తాను

ఒరిస్సా ప్రభుత్వానికి కమ్యూనిస్టుల హెచ్చరిక

ప్రగతిశీలమైన భూసంస్కరణలకై డిమాండ్

భువనేశ్వర్, మార్చి 20

ఒరిస్సాలో అభ్యుదయ కరమైన భూసంస్కరణలను తక్షణం అమలు జరపాలని, భూమికి గరిష్ట పరిమితి నిర్ణయించాలనీ, భూమిశిస్తును రద్దుచేయాలనీ కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు రామకృష్ణపతి, గంగాధర్‌పాయ్‌కే, ప్రాణనాథ్ పట్నాయక్ ప్రభృతులు ఒరిస్సా స్వతంత్ర జనకాంగ్రెస్ మిశ్రమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గత రాత్రి ఇక్కడ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరిగిన ఒకానొక సభలో ప్రసంగిస్తూ వారు పై విధంగా డిమాండ్ చేశారు.

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యవర్గ సభ్యులు శ్రీ రామకృష్ణపతి ప్రసంగిస్తూ రాష్ట్రంలో ఏర్పడిన మిశ్రమ ప్రభుత్వం దళం, ప్రజలపై ఎన్నుల భారాన్ని తగ్గించి సమర్థవంతమయిన పరిపాలనను ఇవ్వలేకపోతే ఈ ప్రభుత్వాన్ని పైకం ప్రజానీకం గద్దె నుండి దించటం తప్పదని హెచ్చరించారు.

శ్రీ ప్రాణనాథ్ పట్నాయక్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో ఏర్పడిన స్వతంత్ర, జనకాంగ్రెస్ మిశ్రమ మంత్రివర్గం ప్రజా వ్యతిరేక పార్టీకి అన్యాయం చేసిందని. ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి ముందు పి. ఎస్.పిని ఆహ్వానించక పోవడంద్వారా ప్రజా తీర్పును అగౌరవించిందనీ విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుత్ ఇంజనీర్ల అసోసియేషన్ జనరల్‌బాడీ హైదరాబాద్‌లో జరిగింది.

* * *

నాగా పర్వతాయకుడు ఫిజో రాజును దేవరో కాల్చివేశారని ఇంఫాల్‌కు వార్త అందింది.

ప్రముఖ క్రికెట్ ఆటగాడు ఓరెల్ అంత్యక్రియలు

ఇందిరాగాంధి ప్రభృతుల సంతాపం

బ్రిడ్జిటౌన్, బార్బేడోస్, మార్చి 19

గత నోవెంబరు జమైకాలో మృతిచెందిన ప్రముఖ క్రికెట్ ఆటగాడు సర్ ఫ్రాంక్ ఓరెల్ భౌతిక కాయానికి నేడిక్కడ అంత్యక్రియలు జరిగాయి.

వెస్ట్ ఇండీస్ ఓల్డ్ క్రికెట్ కాప్టెన్ ఓరల్ భౌతిక కాయాన్ని వెస్ట్‌ఇండీస్ విశ్వవిద్యాలయ ఆర్ట్స్, సైన్స్ కళాశాలఆవరణలో ఖననం చేశారు.

అంత్యక్రియలకు కెనడా, బ్రిటన్, అమెరికా, గయానా, ఆస్ట్రేలియా, ట్రినిడాడ్ ప్రభుత్వ ప్రతినిధులు హాజరయ్యారు.

ఓరల్ క్రికెట్ ప్రజ్ఞా విశేషాలను ప్రతీకగా, శవపేటికపై ఒక క్రికెట్ బ్యాట్‌ను వుంచారు.

ఓరల్ బంధువులూ సంతాపం పంపించిన వారిలో, ఎలిజబెత్‌రాణి, భారత ప్రధాని ఇందిరాగాంధి వున్నారు.

భారతీయ హాకీ చాంపియన్ షిప్ ఆట తిరిగి డ్రా

మధురైలో

మధురై, మార్చి 19

జాతీయ హాకీ చాంపియన్ షిప్ పోటీలో తిరిగి ఆడిన క్వార్టర్ ఫైనల్ ఆట మళ్ళీ డ్రా అయింది.

పశ్చిమ బెంగాల్, రైల్వేల మధ్య యీ ఆట జరిగింది. ఆట సమయం పొడిగించినా మళ్ళీ ఎకమూ స్కోరు సాధించలేదు.

బొంబాయిలో రోవర్స్ పుట్‌బాల్ పోటీలు

సెమీ ఫైనల్‌లో డ్రా

బొంబాయి, మార్చి 10

రోవర్స్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంటు పోటీలలో నేడు జరిగిన సెమీఫైనల్ ఆట 1-1 తో డ్రా అయింది.

వాస్కో క్లబ్ (గోవా) రిజర్వుబాంక్ (బొంబాయి) మధ్యలో పోటీ జరిగింది.

శ్రీ కామరాజ్‌తో జగ్‌జీవనరాం ప్రభృతుల భేటీ

న్యూఢిల్లీ, మార్చి 20

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్‌తో కేంద్రమంత్రులు శ్రీయుతులు జగ్‌జీవన్‌రాం, వి. కె. ఆర్. వి. రావు, పార్లమెంటు సభ్యులు శ్రీ ఆర్. కె. ఖాదిల్‌కర్ నిన్న ఇక్కడ కలుసుకొని సంభాషించారు.

మద్యపాన నిషేధ సమస్య

త్వరలో నిర్ణయం చేయనున్నట్లు కేరళ అసెంబ్లీలో శ్రీమతి గౌరి

తిరువనంతపురం, మార్చి 20

మద్యపాన నిషేధ సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తుందని, త్వరలోనే ఒక నిర్ణయం చేస్తుందని రాష్ట్ర శాసనసభలో, రెవెన్యూ మంత్రి శ్రీమతి గౌరి ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

శ్రీమతి గౌరి, మద్యపాన నిషేధ వ్యవహారాల బాధ్యతలనుగూడా నిర్వహిస్తున్నారు.

మార్క్సిస్టు సభ్యుడు, శ్రీ సి. కె. బాలకృష్ణన్ ప్రశ్నకు సమాధానం చెబుతూ, శ్రీమతి గౌరి మద్యపాన నిషేధాన్ని ఎత్తివేసి, మద్యాన్ని దుకాణాలద్వారా అమ్మించే హక్కును వేలంచేస్తే ప్రభుత్వానికి పాలికా 8 కోట్ల రూపాయలు ఆదాయం రాగలదని అన్నారు.

కేరళలో మొత్తం 9 జిల్లాలలో, నాలుగు జిల్లాలలో మద్యపాన నిషేధం అమలులో వున్నది. మిగతా జిల్లాలలో, కొన్ని తాలూకాలలో కూడా నిషేధం అమలు జరుగుతున్నది.

1965-66 సంవత్సరాలలో, తిరువనంతపురం జిల్లాలో, 3350 మద్యపాన దుకాణాలు కనుగొనబడ్డాయనీ, అందులో 1880 మందికి జరిమానాలు విధించడం జరిగిందనీ కేరళ కాంగ్రెసు సభ్యుడు, జోసెఫ్‌బాజికాట్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ప్రభుత్వానికి ఆదాయం కొరకు పెట్టిన పెట్టెనప్పటికీ, మద్యపాన నిషేధం ఎత్తివేసి నందువల్ల, పేద ప్రజల ఆర్థిక స్థితిగతులను నాశనం చెయ్యదా అని కాంగ్రెసు సభ్యుడు పి. సి. కార్తి ప్రశ్నించగా, అలాఅని సభ్యులు (జార్జి) అనుకొంటున్నారని ఆమె అన్నారు.

మద్యనిషేధచట్టం అమలుకు ప్రధాన ప్రతిబంధకం తాగుడు

అలవాటున్న ప్రభుత్వాధికార్లే

— టేక్‌చంద్ కమిటీ నివేదిక

న్యూఢిల్లీ, మార్చి 20

మద్యపాన నిషేధ చట్టం సక్రమంగా అమలు జరగక పోవటానికి గల ప్రధాన ఆటంకం తాగుడు అలవాటయిన అధికార్లేనని టేక్‌చంద్ కమిటీ స్పష్టంచేసింది

మద్య నిషేధ చట్టానికి ప్రభుత్వాధికార్లు గనుక కట్టుబడివుంటే ఆ చట్టం 50 శాతం జయప్రదం అయినట్లేనని ఆ నివేదిక పేర్కొన్నది.

టేక్‌చంద్ కమిటీ నివేదిక సంగ్రహపాఠాన్ని అఖిలభారత మద్యనిషేధ సమితి ఈరోజు విడుదల చేసింది.

మద్యపానం అలవాటున్నవారు ప్రభుత్వ ఉద్యోగాలలో ఉండటానికి తగరని ప్రభుత్వం నిబంధన పెట్టాలని ఈ కమిటీ సూచించింది. ప్రస్తుతం ఉద్యోగాలలో వుంది, తప్పని సరయిన వారికి తాగేందుకు సర్టిఫికెట్లు యివ్వాలని సూతనంగా ఉద్యోగాలలో చేర్చుకునేవారి విషయంలో మాత్రం త్రాగుడును ఖచ్చితంగా నిషేధించాలని సూచించింది.

వైనిక దళాలకు మత్తు పానీయాలను సప్లయి చేసే విషయాన్ని కూడా పరిశీలించాలని కోరింది. తాగుడువల్ల సైనికులలో వచ్చే దుష్పరిణామాల గురించి ప్రభుత్వం పరిశీలించాలని కోరింది.

మద్యనిషేధ చట్టం అమలు బాధ్యత పోలీసులకు వదిలి వేయాలనీ వారి దైనందిన కార్యక్రమంలో అవిభాగం కావాలని అన్నది.

భారత్ - ఈజిప్టులచే యుద్ధ విమానాల నిర్మాణం

మొదటి విమానం తొలియానానికి సిద్ధం

కైరో, మార్చి 19

భారత-ఈజిప్టు దేశాలు కలసి నిర్మించిన మొదటి నూపర్‌సానిక్ యుద్ధ విమానం ప్రయోగాత్మకయానాలకై తయారుగావుంది.

15 రోజుల్లో తొలియానం చేస్తుందని ఏ. టి. ఐ. విలేకరి విల్‌ఫ్రిడ్ లాంబర్ వ్రాస్తున్నారు.

ఈజిప్టు తయారుచేసిన సూపర్ సానిక్ ఇంజన్, భారత దేశంలో తయారయిన ఒక హెచ్. యఫ్. 24 శత్రు-తో ఈ విమానాన్ని నిర్మించారు.

ప్రముఖ భారతీయ టెస్ట్ పైలట్ వింగ్ కమాండర్ నోస్రా ఈ విమాన తొలియానాన్ని కంట్రోల్ చేస్తారు.

ఇది సఫలవదం అయితే భారత దేశం బడ్జ్‌ఆరల్ రిపబ్లిక్ దేశాలకేగాక, మొత్తం ఆఫ్రో-ఆసియా దేశాలకు, తమ యుద్ధ విమానాల ఉత్పత్తి అభివృద్ధిలో పెద్ద విజయంఅని యిక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

హెచ్. ఎఫ్. 24 విమాన దత్రాలకుతగిన ఇంజన్లను యితర చోట్లనుండి తెచ్చుకొనడానికి ప్రయత్నించి విఫలమై ఈ ఇంజన్లను తయారుచేసేందుకు, 1964 లో భారతదేశం, బడ్జ్ ఆరల్ రిపబ్లిక్‌తో ఒప్పందం కుదుర్చుకొన్నది.

సోవియట్ జనాభాను మట్టు పెడతారట

అమెరికా రక్షణమంత్రి మెక్‌నమారా ప్రగల్భాలు

వాషింగ్టన్, మార్చి 21

సోవియట్ యూనియన్ గనుక తనపై అణ్వస్త్ర దాడి జరిపితే, అమెరికా తిరుగు దాడి చేసి 12 కోట్ల సోవియట్ జనాభాను మట్టు పెట్టుతుంది అని అమెరికా రక్షణశాఖ మంత్రి రాబర్ట్ మెక్‌నమారా ఈ సంవత్సరం జనవరి చివరలో జరిగినతమ సెనేట్ రహస్య సమావేశంలో చెప్పినట్లు నిన్న యిక్కడ వెల్లడైంది.

సోవియట్ నగరం నష్టాన్ని మరింత పెంచడమూ సులభమే అని ఆయన అన్నారు.

400 కోట్ల డాలర్లు వెచ్చించి మిస్సైల్ వ్యతిరేక రక్షణ వ్యవస్థను అమెరికా నిర్మించుకోవడం నిరుపయోగం. అందువల్ల అదనంగా చేయూతే భద్రత యేర్పడుతుంది. రష్యన్లు మన వ్యవస్థను నిష్ప్రయోజనం చేస్తారు అని మెక్నమారా చెప్పారు.

కార్‌వార్ జిల్లాకు చేపలసుధ ద్రవపరిచే రెండు వ్యానుల కేటాయింపు

కార్‌వార్, మార్చి 19

ఒక్కొక్కటి మూడు టన్నుల చేపలను ద్రవపరిచే రెండు వ్యానులను కార్‌వార్ జిల్లాకు కేంద్రాలలో ఏర్పాటు చేశారు.

మత్స్య పరిశ్రమశాఖ కార్‌వార్ జిల్లాకు వీ:ని కేటాయించింది.

కేరళ కళాశాలల్లో పుస్తక బ్యాంకులు

కేరళ ప్రభుత్వ నిర్ణయం

తిరువనంతపురం, మార్చి 19

షెడ్యూల్డులకులాల విద్యార్థుల సౌకర్యార్థం రాష్ట్రంలోని వైద్య, ఇంజనీరింగ్ కళాశాలలూ, పాలిటెక్నిక్‌లలోనూ వచ్చే సంవత్సరంనుండి పుస్తకబ్యాంక్‌లు ప్రారంభించనున్నారు.

ఈ పథకం ప్రారంభించడానికి 1967-68 వ సంవత్సర రాష్ట్ర బడ్జెట్ అంచనాలలో, 10 వేల రూపాయలు కేటాయించారు. షెడ్యూల్ కులాలకుచెందిన విద్యార్థులకు సరఫరా చేసేనిమిత్తం పాఠ్య గ్రంథాలను కొనేందుకై ఆయా కళాశాలల ప్రధానోపాధ్యాయులకు యీ నిధులను అందచేస్తారు.

విద్యార్థి తన కోర్సు పూర్తి చేసిన తరువాత తిరిగి పుస్తకాలు యివ్వవలసి వుంటుంది.

షెడ్యూలు జాతుల విద్యార్థులకుగూడా యిలాంటి సౌకర్యం కలిగించడానికిబడ్జెటులో 2 వేల రూపాయలు కేటాయించారు.

ఆర్. టి. సి. సిబ్బందికి వేతన నిర్ణాయక సంఘం

అనవసరమని వేదుల విమర్శ

విజయవాడ, మార్చి 20

ఆర్. టి. సి. ఉద్యోగులకు స్థిర సంఘాన్ని నియమిస్తామని ఆర్.టి.సి కార్పొరేషన్ సూచించడం అసంతృప్తికరమని ఆర్.టి.సి గుమాస్తాల సంఘం అధ్యక్షులు శ్రీ వేదుల జగన్నాథరావు ఇక్కడ చెప్పారు.

శ్రీ జగన్నాథరావు ప్రభుత్వ అనుకూల సంస్థ అయిన ఆర్. టి. సి. నేషనల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కూడా. ప్రస్తుతం ఆర్. టి. సి. సిబ్బంది కోరుతున్నది వేతన సంఘ నియామకం కాదనీ, ఇలాంటి వేతన సంఘాన్ని నియమించ వలసిన అవసరం లేదనీ, ఆర్. టి. సి. సిబ్బంది. వేతనాల పునర్నిర్ణయాన్ని సంప్రదింపులద్వారా పరిష్కరించు కోవాలని కోరుతున్నదనీ ఆయన చెప్పారు.

కాంటన్ మేయర్ అరెస్టు

హాంకాంగ్, మార్చి 19

కాంటన్ మేయర్ త్సియాంగ్‌సన్, మరో 20 మంది కాంటన్ మున్సిపల్, క్యాంగ్‌టున్ రాష్ట్రపార్టీ కమిటీల సభ్యులను చైనా ప్రభుత్వం అరెస్టుచేసినట్లు చైనానుండి వచ్చిన ప్రయాణీకుల ద్వారా తెలుస్తోంది.

కాంటన్‌ను యిటీవల స్వాధీనపర్చుకున్న సైన్యానికి వ్యతిరేకంగా తిరుగుబాటును రెచ్చగొట్టడానికి యత్నించారని వీరిని అరెస్టు చేశారు.

పనులలోకి రాని వందలాది కార్మికుల్ని సైన్యం అరెస్టు చేస్తున్నది.

విచ్ఛిన్న చర్యలు సాగుతున్నవని ప్రభుత్వ ప్రకటన

ఇంకా కొన్ని జిల్లాలలో విచ్ఛిన్న చర్యలు సాగుతున్నవని, చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ, ప్రభుత్వం గతరాత్రి విడుదల చేసిన ప్రకటనలో తెల్పాయి.

ఆరాటాలకు నష్టం కలిగించేవారిని చూస్తూ వూరుకోరాదని ఆ ప్రకటన హెచ్చరించింది.

సుకర్నో కున్నబీప్ స్కాట్ ఆఫ్ ఇండోనీషియా అన్న విషయం కూడా లాగివేసినట్లు జకార్తా రేడియో ప్రకటించింది.

* * *

ఎడింబరోరాజు ఫిలిప్ గతరాత్రి నాగిపుర్ గుండా కరాచీ వెళ్ళారు.

ఇంద్రాణి నాట్యానికి మాస్కోలో మన్ననలు

మాస్కో, మార్చి 20

ప్రముఖ భారతీయ నర్తకి ఇంద్రాణి, ఆమె బృందం తమ ప్రదర్శనలకు సోవియట్ ప్రజల మన్ననలను విశేషంగా పొందింది. రాత్రితో ఆమె ప్రదర్శనలు ముగిశాయి. ఈ రోజు ఇంద్రాణి బృందం స్వదేశానికి బయలుదేరింది.

SINDOL
POWDERS
TABLETS
BALM

సిండాల్
పౌడర్లు, టాబ్లెట్లు, బామ్
నొప్పులు, బాధలు,
తలనొప్పి, జలుబుకు
శీఘ్ర నివారిణి

ASEPTICUS CO.
G.P.O.BOX-560-BOMBAY-1

వర్తమాన పరిణామాలను మార్గదర్శిని

1. వర్తమాన వైరుధ్యాలు, చోదక శక్తులు — పేజీలు 36 రు. 0-20
2. చరిత్ర నేర్పిన గుణపాఠాలు — 44 — 0-20
3. మార్క్సిజం-లెనినిజం-కమ్యూనిస్టుపార్టీ ఐక్యత — 25 — 0-20

పోస్టేజి: అదనం ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజారు, హైద్రాబాద్

రేపే విడుదల

విశ్వశాంతి వారి

కంచుకోట

ఉదయం 10 గంటల ఆటతో ప్రారంభం

విజయా టాకీస్ ... విజయవాడ
శ్రీ శ్రీనివాసటాకీస్ ... గుంటూరు
రాజ్యం పిక్చర్ ప్యాలెస్... తెనాలి
మోహన్ థియేటర్ ... చీరాల
శ్యాంప్రసాద్ టాకీస్... ఒంగోలు
నాగార్ వలి టాకీస్ ... నరసరావుపేట
వెంకటేశ్వర టాకీస్ ... నెల్లూరు
గౌరీశంకర్ టాకీస్ ... గుడివాడ
సాగర్ టాకీస్ ... మచిలీపట్నం
శ్రీకృష్ణ బాలాజీ టాకీస్ ... తాడేపల్లిగూడెం
వీరనారాయణటాకీస్ .. తణుకు
లీలా మహల్ ... పాలకొల్లు
ఎస్. ఆర్. కె. పాండురంగటాకీస్ ... భీమవరం
వీరభద్ర టాకీస్ ... రాజమండ్రి
లీలా మహల్ ... అమలాపురం

క్రౌన్ టాకీస్ ... కాకినాడ
రామకృష్ణ పిక్చర్ ప్యాలెస్ ... అనకాపల్లి
ప్రభాత్ టాకీస్ ... విశాఖపట్నం
వెంకటేశ్వర టాకీస్ ... విజయనగరం
వెంకటేశ్వర టాకీస్ ... ఏలూరు
ప్రభాత్ ... హైదరాబాద్
అప్సర ... హైదరాబాద్
అంజలి ... సికింద్రాబాద్
లక్ష్మి టాకీస్ ... వరంగల్
మోహన్ ... నిజామాబాద్
ఐ. యస్. మహల్ ... తిరుపతి
ప్రతాప్ టాకీస్ ... చిత్తూరు
భాస్కర్ పిక్చర్ ప్యాలెస్ & రోనక్ పిక్చర్ ప్యాలెస్ } కడప
ముబారక్ టాకీస్ ... బళ్ళారి
రాజ్ పిక్చర్ ప్యాలెస్... నంద్యాల

* డిస్ట్రిబ్యూటర్లు

ఆంధ్ర : జ్యోతి పిక్చర్స్, విజయవాడ.
సీడెడ్ : జయలక్ష్మి పిక్చర్స్, గుంతకల్లు.
నైజాం : వాణీ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్, సికింద్రాబాదు.
మైసూరు : సదరన్ మూవీస్, బెంగుళూరు.

వచ్చేనెలలో ముఖ్యమంత్రుల సభ

ముఖ్యమైన విషయాలపై చర్చ

న్యూఢిల్లీ, మార్చి 19

ఏప్రిల్ 8, 9 తేదీలలో న్యూఢిల్లీలో జరిగే ముఖ్యమంత్రుల సమావేశం అనేక విధాల ప్రాముఖ్యమైనదిగా వుండగలదని పి. టి. ఐ. ప్రత్యేక విలేకరి వ్రాస్తున్నారు.

దేశంలోని ఆహార క్షామ పరిస్థితి, స్వదేశంలో సేకరించిన ఆహార ధాన్యాల, దిగుమతి అయిన ఆహార ధాన్యాల పంపిణీ పరిస్థితితో పాటు ముఖ్యమంత్రులు, ప్రత్యేకంగా కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రులు, ప్రధానితో కేంద్ర రాష్ట్ర సంబంధాలు. త్వరగా ఆమోదపరచవలసిన పథకాలకు కేంద్రం యివ్వవలసిన సహాయం గురించి, చర్చలు జరుపుతారు.

నిర్మాణాత్మక ప్రయత్నాలలో, కేంద్ర ప్రభుత్వంనుండి. సహకార, సహాయాలు, అందగలవని, హామీయిస్తూ, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, ముఖ్యమంత్రులకు ఇదివరకే లేఖలు వ్రాశారు.

ఏమాంటి వివక్షత లేకుండా రాజ్యాంగ సరిస్థితిని మాత్ర తప్పకుండా కేంద్రప్రభుత్వం గౌరవించగలదనీ, జాతీయసమస్యల పరిష్కారానికి సహకార వైఖరిని ప్రదర్శించేందుకై ఏర్పాట్లను బలోపేతంచేయగలదని నిన్న పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి రాధాకృష్ణన్ చెప్పారు.

ఈ విధంగా రాష్ట్రపతి ప్రకటించిన దృష్ట్యా కాంగ్రెసేతర ప్రభుత్వాలు యేర్పాటు అయిన రాష్ట్రాల కేంద్ర ప్రభుత్వం మధ్య సక్రమమైన సంబంధాలు యేర్పాటు చేయడానికి యెలాంటి యిబ్బందులు వుండబోవని యీ విలేకరి వ్రాస్తున్నారు.

చతుర్థ ప్రణాళికలో కలిసిన పథకాలకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలకుఉన్న వనరుల మేరకు ఆర్థిక సహాయం గూడా చెయ్యగలదనికూడా ఈ విలేకరి వ్రాస్తున్నారు.

రెండు సంవత్సరాలుగా కడువుపరిస్థితివల్ల కలిగిన దుష్పరిణామం దృష్ట్యా ఇటీవల ధరలు పెరుగుతున్న దృష్ట్యా. ఇంటబయటవనరుల సేకరణ అవకాశాలదృష్ట్యా. ప్రణాళికను తిరిగి సమీక్షించుతున్నారు.

ప్రధాని, ముఖ్యమంత్రుల చర్చలలో ప్రణాళికాసంఘాన్నిసక్రమంగా పునర్వ్యవస్థీకరించాలన్న విషయం గూడా రాగలదని తెలుస్తున్నది.

సోవియట్‌పై చైనా కొత్తరకపు విమర్శ

భారత ప్రభుత్వానికి నైతిక విశ్వాసాన్ని పెంపొందించుతున్నదని

హాంకాంగ్, మార్చి 19

బహు ఏతులు, పొగడ్తలద్వారా భారత దేశ నూతన ప్రభుత్వాన్ని సోవియట్ యూనియన్, అమెరికాలు సమర్థిస్తున్నవని దిగజారిపోతున్న భారత ప్రభుత్వ నైతిక విశ్వాసాన్ని పెంపొందించుతున్నవని చైనా విమర్శించింది.

విశాలాంధ్ర నిర్వాహక సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, ప్రధాన సంపాదకుడు: ఏటూరు బలరామమూర్తి. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-4